ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

గురువారం 01 అక్టోబర్ 2026 | సంపుటి: 28 సంచిక: 167
Wednesday 01 octobar 2026 | Vol.No 28 Issue No .167
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

### ప్రజలకు సేవలందించడంలో
# ఉద్యోగులదే కీలక పాత్ర

- ప్రభుత్వ కార్యాలయాలు పేదలకు నమ్మకాన్ని కలిగించేలా ఉండాలి
- కరీంనగర్‌లో రూ.944 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- కేంద్ర - రాష్ట్ర సహకారంతోనే వేగవంతమైన అభివృద్ధి





కరీంనగర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వంలో పనిచేస్తున్న పూర్తికాలపు ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కలిపి సుమారు 10.5 లక్షల మంది ఉద్యోగులు తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం మూడు శాతం మంది ఉద్యోగులు 95 శాతం ప్రజలకు సేవలందించడం ఎంతో శ్రమ, నిబద్ధతతో కూడుకున్న పని అని పేర్కొన్నారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు సమర్థవంతంగా చేరుతాయని అన్నారు. కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన లిలిసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)ను ముఖ్యమంత్రి మిగతా 2లో..

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ
- కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్
- పలు అంశాలపై చర్చ జరిగే అవకాశం
- కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం!?

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు జరగనుంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఈ కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో..



# సిరిసిల్లను ‘ఊరిసిల్ల’గా మార్చారు

### సిరిసిల్లలో బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు

- గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం
- సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- జెండా ఎగురవేసిన మొనగాడికి మంత్రి పదవి
- భవిష్యత్తులో మంత్రివర్గంలోకి తీసుకుంటా..
- గత ప్రభుత్వం సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు
- సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా
- తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లతో రాజకీయ లబ్ది
- కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకున్నారు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తా..
- అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ శ్రీకారం
- సిరిసిల్ల ప్రజాపాలన బహిరంగ సభలో సిఎం రేవంత్

సిరిసిల్ల, సెప్టెంబర్ 30 : గజ్వేల్ గడీ కూల్చినట్లే ఈసారి సిరిసిల్ల గడీని నేలమట్టం చేద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గరుడ పక్షి దెబ్బ కాకి పిల్లకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా హోటళ్లలో ప్లేట్లు కడిగిన వ్యక్తికి తన విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా స్పందించారు. ఫామ్‌హౌస్‌లలో నిద్రపోయిన వారికి తన గురించి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్ల పాలనలోనే సిరిసిల్ల అభివృద్ధికి రూ. 1,500 కోట్లు కేటాయించామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని మిగతా 2లో..



## హైదరాబాద్‌ను గేమింగ్, యానిమేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు

*తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక కార్యక్రమాల రూపకల్పన: సీఎస్ సంజయ్ జాజు*



హైదరాబాద్, సెప్టెంబర్ 30 :హైదరాబాద్‌ను గేమింగ్, VFX మరియు యానిమేషన్ పరిశ్రమలకు జాతీయ మరియు అంతర్జాతీయ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు తెలిపారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపడుతున్నట్లు మిగతా 2లో..

## జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలి

- కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి
- రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా మిగతా 2లో..

## అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

- నో యూపీఐ డే నిరసనను విరమణ
- నిర్మలా సీతారామన్‌తో వ్యాపారవేత్తల భేటీ




న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 : యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న ‘నో యూపీఐ డే’ మిగతా 2లో..

### మోదీ-ట్రంప్ ఫోన్ కాల్..
## వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
- ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
- ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ
- సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం



మిగతా 2లో..

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దుమారం..
## కాంగ్రెస్‌ను నిలదీసిన కవిత

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
- రెండు స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికే అవకాశం
- ఇది సామాజిక అన్యాయమంటూ కవిత తీవ్ర విమర్శ

హైదరాబాద్, సెప్టెంబర్ 30 : తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలనూ రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించడం పూర్తి మిగతా 2లో..



## పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు

- మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు
- వచ్చే ఎన్నికల్లో సిఎం అభ్యర్థిని నేను కాదు
- కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారు
- కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- బీఆర్ఎస్-బీజేపీ మధ్య పొత్తు ఉండబోదు
- రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, మిగతా 2లో..

### రాజస్థాన్‌తో ఒప్పందం
# రద్దు చేయండి

- బొగ్గు, నీళ్లు, స్థలం మనది.. , ● రాజస్థాన్‌తో ఒప్పందం ఎందుకు?
- రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూటి ప్రశ్న?, ● సిరిసిల్ల ఏమైనా ఏమైనా శత్రు రాజ్యమా?, ● పోలీసు బందోబస్తుతో సిరిసిల్లకు రావడమా!, ● సిరిసిల్ల ఎలా ఉందో అడిగి తెలుసుకో.., ● కేటీఆర్‌కు ముందు, తర్వాత అభివృద్ధి చూడు
- సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు కౌంటర్



హైదరాబాద్, సెప్టెంబర్ 30 : తెలంగాణ విద్యుత్ రంగంలో సింగరేణి-రాజస్థాన్ ఒప్పందం మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో ఉత్పత్తయ్యే విద్యుత్‌లో మిగతా 2లో..

## కెపాసిటీ బిల్డింగ్‌పై ప్రభుత్వ ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ

- పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండొద్దు
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందించే సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ, అన్నక్యాంటీన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, సంక్షేమ హాస్టళ్లల్లో వసతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్ర స్థానంలో ఉందని సీఎం చెప్పారు. ఐగాట్ కర్మ యోగి మిగతా 2లో..



## ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం

- విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ
- రూ.28,112 కోట్ల విలువైన భూములపై హక్కులు కల్పించిన ప్రభుత్వం
- పేదల ఆత్మగౌరవానికి ఇది పట్టాభిషేకం అని పేర్కొన్న సీఎం చంద్రబాబు
- అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని తీవ్ర విమర్శలు
- వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి నీళ్లు అందిస్తామని హామీ



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఆయన ఇంటి మిగతా 2లో..

## ‘సర్’పై వివాదం వేళ.. ‘ఇండియా’ కూటమి 6 కీలక డిమాండ్లు

- పాత ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్
- ఓటరు తొలగింపుపై కారణాలు, అప్పీల్ అవకాశం కల్పించాలని డిమాండ్
- ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానం అమలు చేయాలన్న ‘ఇండియా’ కూటమి
- ఈసీపై అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలగాలని వ్యాఖ్య

మిగతా 2లో..



## కెపాసిటీ బిల్డింగ్‌పై ప్రభుత్వ ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ

ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించామని... రియల్ టైమ్‌లో పని చేసేలా ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారన్నారు. వివిధ వర్సిటీల కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఐఏఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఓరియంటేషన్ తీసుకుంటూ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటారో... అదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక తాగునీటి సమస్యను నివారించే విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్ష సందర్భంగా పట్టణాల్లో తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు పడటంతో పట్టణాల్లో తాగునీటి సమస్య చాలా వరకు తగ్గిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. రాయలసీమలో రెండు మున్సిపాలిటీల్లో కొద్దిపాటి తాగునీటి సమస్య ఉందని.. దాన్ని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక విశాఖ నగరంలో కూడా గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయిందని.. తాగునీటి సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు వివరించారు. పట్టణాల్లో కానీ.. పల్లెల్లో కానీ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు పడ్డాయని నిర్లక్ష్యంతో ఉండొద్దని సూచించారు. ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాలను పెంచేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## 'సర్'పై వివాదం వేళ.. 'ఇండియా' కూటమి 6 కీలక డిమాండ్లు

ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహరిస్తున్న తీరుపై ఇండియా కూటమి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈసీ వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరు ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. భవిష్యత్ ఎన్నికల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (SIR)కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకోవాలని ఇండియా కూటమి కోరింది. ఓటర్ల జాబితాలో జరిగే ప్రతి మార్పుపై పూర్తి పారదర్శకత ఉండాలని చెప్పింది. నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా చేర్పులు, తొలగింపులు, సవరణల వివరాలను బహిరంగంగా ఉంచాలని డిమాండ్ చేసింది. ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు కారణాలను తెలియజేయాలని కూటమి కోరింది. అలాంటి నిర్ణయంపై అప్పీల్ చేసుకునేందుకు సమర్థమైన విధానం ఉండాలని పేర్కొంది. పరిపాలనా లోపాలు, తగిన పత్రాలు లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటి కారణాలతో అర్హులైన ఓటర్లు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని కోరింది. ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేసింది. యువత, తొలిసారి ఓటు వేయబోయే వారికి సులభంగా ఓటరు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరింది. ఎన్నికల వ్యవస్థలో సంస్థాగత జవాబుదారీతనం పెరగాలని ఖర్గే అన్నారు. అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం పనిచేయాలని డిమాండ్ చేశారు.ఎలాన్యా, మహారాష్ట్ర ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించారని ఖర్గే ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ స్పందించలేదని అన్నారు. పారదర్శక స్థానంలో రహస్య విధానం రాకూడదని, ఒక్క వ్యక్తికి ఒక ఓటు, ఓటుకు సమాన విలువ అనే సూత్రం బలహీనపడకూడదని ఇండియా కూటమి పేర్కొంది.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దుమారం.. కాంగ్రెస్‌ను నిలదీసిన కవిత

సామాజిక అన్యాయమని ఆమె ఆరోపించారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డిని, కరీంనగర్-ఖమ్మం-వరంగల్ స్థానానికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఇద్దరు అభ్యర్థులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే కావడంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా కవిత స్పందించారు. "రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు... రెండు చోట్లా రెడ్డి నేతలకే టికెట్లు... ఇది పూర్తి సామాజిక అన్యాయం కాదా?" అని ఆమె ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉంటుందని, కేవలం ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇవ్వడం తెలంగాణ ఆత్మగౌరవానికి విరుద్ధమని ఆమె పేర్కొన్నారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

ఆధ్వర్యంలో జరుగుతున్న 37వ మంత్రివర్గ సమావేశం కావడం విశేషం. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యాంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లోని ముఖ్యమైన సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించనున్నారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దరఖాస్తు చేసుకున్న పేదలు, అర్హులందరికీ త్వరగా లబ్ధి చేకూర్చేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఈ కేబినెట్ భేటీలో ఖరారు చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ మార్గాలు, రాబోయే రోజుల్లో కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల తదితర అంశాలపై కూడా మంత్రులు సమాలోచనలు చేయనున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందించాల్సిన సాయం, పెండింగ్ బకాయిలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను మరింత వేగవంతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని భావిస్తున్నారు. పాలిటెక్నిక్?లను స్కిల్ ?యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆర్‌ఆర్‌ఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణ పై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్‌లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

## జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలి

తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ.. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

# అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని భరోసా లభించిందన్నారు. దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ తొలుత 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చాయి. అయితే కేంద్రంతో చర్చల తర్వాత ఆ పిలుపును వెనక్కి తీసుకున్నాయి. ఇటీవల ఉండగా... రూ.2,000కు మించిన అర్హత ఉన్న మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. మరోవైపు యూపీఐపై జీఎస్టీ భారం పెరుగుతుందన్న వార్తలను ఎన్‌పీసీఐ గతంలో ఖండించింది. రూ.2,000 వరకు జరిగే లావాదేవీలకు జీరో ఎండీఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం యూపీఐ వ్యాపార లావాదేవీల్లో 96 శాతానికి పైగా రూ.2,000లోపే ఉన్నాయి.

## సిరిసిల్లను 'ఉరిసిల్ల'గా మార్చారు

ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఏమీ చేయకుండా టీవీ ఛానళ్లు, పత్రికలు, ఫామ్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లు మాత్రమే సంపాదించుకున్నారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. టెండర్లు వేసి కేవలం కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. చివరకు ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు కొట్టి తిన్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు 'పుట్టింటి సారె' ద్వారా నాణ్యమైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పథంగా పెట్టిస్తున్నామని పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిలవాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముందు దళితులు దప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు ఆక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం... ఫిరంగులపై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్లపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు, ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు వంటి అంశాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబం సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా అని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లను రాజకీయంగా ఉపయోగించుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆస్తులపై కూడా ఆయన పలు విమర్శలు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ 2009 నుంచి వరుసగా ఎన్నికవుతున్న విషయాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ఇంతకాలం ప్రాతినిధ్యం వహించినప్పటికీ నియోజకవర్గంలోని నేత కార్మికుల సమస్యలు ఎందుకు పూర్తిగా పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ పొందారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఫామ్‌హౌస్‌లు, ఫారిన్ లైఫ్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణం ఎందుకు పూర్తికాలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు, కమీషన్ల విషయంలో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టింటి సారె పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. సిరిసిల్ల చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం రెండున్నరేళ్ల కాలంలో రూ.1,731 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు కూడా తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.ఇదే.. సిరిసిల్ల సభలో ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా మండలికి పంపాలని ఆయన కోరారు. సిరిసిల్ల నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్‌పై రాజకీయంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడటమే లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను

## ప్రజలకు సేవలందించడంలో ఉద్యోగులదే కీలక పాత్ర

ప్రారంభించారు. సమూదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలకు పేదలకు నమ్మకం, విశ్వాసం కలిగించేలా ఉండాలని సీఎం అన్నారు. సమస్యలు, బాధలతో కార్యాలయాలకు వచ్చే నిరుపేదలను కుటుంబ సభ్యులుగా భావించి అధికారులు, ఉద్యోగులు సేవలందించాలని సూచించారు. సంక్షేమ పథకాలు పేదలకు చేరడంలో ప్రభుత్వ ఉద్యోగులే కీలక ప్రతినిధులని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలు, చట్టాలు, అనుమతులు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడ్డ పేరు వచ్చినా అందుకు ఉద్యోగుల పనితీరు కూడా ఒక కారణమని అన్నారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నామని

సీఎం చెప్పారు. ప్రమోషన్లు, బదిలీలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఆర్సీ, ఇతర ప్రయోజనాలు, ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలను వీలైనంత వరకు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించామని చెప్పడం లేదని, ఇంకా సమస్యలు ఉన్నాయని పేర్కొంటూ.. ప్రజలకు సేవలందిస్తూనే ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించుకుందామని అన్నారు.

కరీంనగర్‌కు రూ.944 కోట్ల పనులు

కరీంనగర్ జిల్లాలో రూ.944 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించామని, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశామని సీఎం తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.840 కోట్ల నిధులు సాధించామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తే ముఖ్యమంత్రిగా అభినందించడంలో ఎలాంటి శషభిషలు లేవని అన్నారు.ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయడం సహజమని, మిగతా సమయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు చేపట్టినా కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకపోతే వాటి ప్రయోజనాలు ప్రజలకు అందవని అన్నారు. అభివృద్ధి కోసం కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు.

కలవాల్సి ఉంటున్నారు. రాష్ట్రంలోని దాదాపు పదిన్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 4 కోట్ల ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బలమైన వారధులుగా ప్రభుత్వ ఉద్యోగులు నిలుస్తున్నారని కొనియాడారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నాడు ఆయన నూతనంగా నిర్మించిన కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన పేదలకు చేరాలంటే ఉద్యోగుల కష్టపడే తత్వమే కీలకమని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టరేట్‌కు సమస్యలతో వచ్చే ప్రజలను సొంత కుటుంబ సభ్యుల్లా భావించి వారికి సాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితమని, మిగిలిన సమయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. మంచి పేరు వచ్చినా, చెడ్డపేరు వచ్చినా ఉద్యోగుల వల్లేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కేవలం 3 శాతం మంది ఉద్యోగులు 97 శాతం ఉన్న ప్రజలకు సేవ చేయడం ఎంతో క్రమశిక్షణతో కూడుకున్న పని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఉద్యోగుల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఉద్యోగుల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పనిచేయడం లేదనే భావన ప్రజల్లోకి వెళ్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్ని చట్టాలు చేసినా, ఎన్నెన్ని నిధులు కేటాయించినా వాటిని క్షేత్రస్థాయిలోకి చేరవేయాల్సింది ఉద్యోగులేనని గుర్తుచేశారు. నూతనంగా ప్రారంభించిన కలెక్టరేట్ కార్యాలయం పేద ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఉపయోగపడాలని సూచించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళ్లారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లాలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లు చేశారు. సిరిసిల్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభ జరిగే ప్రాంగణం, హెలిప్యాడ్, సీఎం రేవంత్ ప్రయాణించే మార్గాల్లో రూట్ క్లియర్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

కంటోన్మెంట్‌లో రూ.5 వేల కోట్ల ఎలివేటెడ్ కారిడార్

కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో కంటోన్మెంట్ ప్రాంతం అతిపెద్ద ప్రతిబంధకంగా మారిందని సీఎం తెలిపారు. గతంలో పలువురు నాయకులు ప్రయత్నించినా పరిష్కారం కాని ఈ సమస్యపై తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లను కలిసి వివరించానని గుర్తుచేశారు. అనంతరం ఆరు నెలల్లోనే కంటోన్మెంట్ పరిధిలో దాదాపు 170 ఎకరాల భూమిని రాష్ట్రానికి అందించారని చెప్పారు.కంటోన్మెంట్ ప్రాంతంలో దాదాపు రూ.5 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్‌ను ఏడాదిలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వెల్లడించారు. బేగంపేట విమానాశ్రయం రన్‌వే కింద నుంచి రహదారి నిర్మించేందుకు కూడా అనుమతులు సాధించామని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయ సిద్ధాంతాలు వేరైనా పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై మరోసారి జిల్లాకు వచ్చి సమగ్రంగా సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మోదీ-ట్రంప్ ఫోన్ కాల్.. వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పర సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది.భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికత వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్-అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

## ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం

పట్టాలను పంపిణీ చేశారు. సోమవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'పేదలకు పట్టాభిషేకం' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు ఇప్పటికే పట్టాలు అందజేశాం. ఇప్పుడు విజయవాడలో 26,401 కుటుంబాలకు రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములపై పూర్తి హక్కులు కల్పిస్తున్నాం. ఇది పేదల ఆత్మగౌరవానికి మా ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం" అని పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 60 వేల కుటుంబాలకు రూ.52 వేల కోట్ల విలువైన భూములను అందించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

గొడ్డలి పార్టీ అంటూ తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019-24 మధ్య పాలకులు ప్రతి ఇంట్లో ఆస్తుల వివాదాలు సృష్టించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజలను భయాందోళనకు గురిచేశారు. సర్వే రాళ్లపై తమ బొమ్మలు ముద్రించుకోవడం కోసం రూ.800 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారు. ఇప్పుడు మేము రాజముద్రతో కూడిన వివాదరహిత పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నాం" అని వెల్లడించారు. పురాణాల్లో యజ్ఞాలకు రాక్షసులు అడ్డుపడినట్లు, తాము చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనికి గొడ్డలి పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. అమరావతి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాయడం, చెరకు తోటలను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

## పేరు మార్పినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు

డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే 3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు చేస్తున్నారని ఆయన తన రాజకీయ భవిష్యత్తుని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని.. అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్.. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌ను గేమింగ్, యానిమేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు

ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' ఏర్పాట్లపై సీఎస్ ఈ రోజు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా రాష్ట్రం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా ఈ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యానిమేషన్, గేమింగ్, ఎవీఈ మరియు ఇతర సృజనాత్మక, వినోద రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను ఆకర్షించడానికి మరియు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి వీలుగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. "స్టోరీస్, గేమ్స్ & డ్రీమ్స్" (కథలు, ఆటలు & కలలు) అనే ఇతివృత్తంతో, యువతను ఆకట్టుకునే మరియు స్ఫూర్తినిచ్చేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. సమ్మిట్‌లో భాగంగా 'కామిక్, గేమింగ్ & ఎవీఈ బిజినెస్ డే' కూడా నిర్వహించబడుతుంది. ఈ రంగాలలో సాంకేతికత, ఆవిష్కరణలు, పెట్టుబడి మరియు వ్యాపార అవకాశాలను ప్రదర్శించడానికి ఒక వేదికను కల్పిస్తూ... కామిక్ కాన్ (జీఈఎం జీఈ), డ్రీమ్‌వర్క్ (జీఈఎంఎఫ్‌జీఎమ్ఎం) మరియు ఇండియా గేమ్ ఉత్సవ్‌లతో పాటు డీవీ ఎక్స్‌పో, ఇన్నోవేషన్ జోన్ మరియు యానిమేషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఇప్పటికే సుమారు 50 పెద్ద మరియు దాదాపు 150 మధ్య తరహా యానిమేషన్ మరియు గేమింగ్ కంపెనీలు ఉన్నాయని సీఎస్ పేర్కొన్నారు. మరిన్ని అంతర్జాతీయ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడానికి మరియు ఈ అభివృద్ధి చెందుతున్న రంగాలలో యువతకు మెరుగైన అవకాశాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. సమ్మిట్‌లోని కార్యక్రమాలు మరియు ప్రదర్శనలను వీక్షించేందుకు హైదరాబాద్‌లోని పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులను కూడా ఆహ్వానించనున్నారు. సుమారు 70 కళాశాలల విద్యార్థులు మరియు దాదాపు 50,000 మంది సందర్శకులు ఈ కార్యక్రమాలలో పాల్గొని, వాటిని అనుభవించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

రాజస్థాన్‌కు వాటా ఇవ్వడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి అని.. దాని పెట్టుబడులు, వనరులు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు ఎందుకు వినియోగించాలంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు లేఖలో ప్రధానంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రస్తావించారు. ఈ ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచే అందుబాటులో ఉందని.. నీటి అవసరాలను సమీపంలోని గోదావరి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. ప్లాంట్ ఉన్న స్థలం కూడా తెలంగాణలోనే ఉన్నందున ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌పై రాష్ట్ర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే సింగరేణి, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీయూఎన్ఎల్) మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును చేపట్టే ప్రతిపాదన ఉంది. ఇందులో తెలంగాణ, రాజస్థాన్‌కు చెరో 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపు ఉంటుందని ఒప్పంద సమయంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే బొగ్గు మనది, నీళ్లు మనవి, స్థలం మనది.. కానీ ఇక్కడ ఉత్పత్తయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌లో వాటా రాజస్థాన్‌కు ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సింగరేణి-ఆర్‌వీయూఎన్ఎల్ భాగస్వామ్యంలో చేపట్టే విద్యుత్, సౌర ప్రాజెక్టులకు కలిపి సుమారు రూ.22 వేల కోట్ల పెట్టుబడి ఉంటుందని ఒప్పంద సమయంలో ప్రకటించారు. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుతో పాటు రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదన కూడా ఇందులో ఉంది. ఈ పెట్టుబడిలో సింగరేణి వనరులను రాజస్థాన్ అభివృద్ధికి మళ్లించాల్సిన అవసరం ఏముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలోనే విద్యుత్ అవసరాలు ఉన్న సమయంలో ఇతర రాష్ట్రానికి విద్యుత్ కేటాయించే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. కనీసం 7, 8 గంటల విద్యుత్ కూడా అందని పరిస్థితులు ఉన్నాయని ఆయన విమర్శించారు. విద్యుత్ కొరత, పవర్ హాలిడేల వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ నిర్వహణపై ప్రశ్నలు సంధించారు. విద్యుత్ వ్యవస్థలో తమ ప్రభుత్వ వైఫల్యాలను వాణిజ్య పరిస్థితులు, ఎల్‌నినో వంటి కారణాలపై నెట్టివేయడం సరికాదని అన్నారు. అలాగే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు నాణ్యమైన బొగ్గు అందించాల్సి ఉండగా తక్కువ గ్రేడ్ బొగ్గు వినియోగిస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారు. కొత్తగూడెం, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి అంతరాయాలకు కూడా ప్రభుత్వ నిర్వహణే కారణమని విమర్శించారు. ఇవన్నీ హరీశ్‌రావు చేసిన ఆరోపణలేనని.. వాటిపై ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా ఎన్టీపీసీ నుంచి తెలంగాణకు లభించాల్సిన విద్యుత్ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## దేవుళ్లకు పార్టీల తిప్పలు

మన దేశ రాజకీయాలలో మతం.. దేవుళ్ళు.. విశ్వాసాలు ముడిపడి ఉండడం కొత్త కాదు. ఆ రాజకీయపరటం ఇప్పుడు మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. ఒకవైపు బిజెపి రాజకీయాలలో జైశ్రీరామ్ అనే నినాదాన్ని తరచూ వినిపిస్తూ ఉంటుంది. రాముడి చుట్టూ ఏర్పడిన పొలిటికల్ నేరేటివ్ ను డెవలప్ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ దాన్ని బద్దలు కొట్టే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ వైపు నుంచి హర హర మహాదేవ్ అనే నినాదాన్ని ముందుకు తెచ్చింది.ఈ చర్చకు తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింతగా ఆజ్యం పోశాయి. ఢిల్లీ నగరంలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. శివుడిని పేదల దేవుడు అని కొనియాడారు. రాముడిని ధనికుల దేవుడు అని అర్థం వచ్చేలాగా వ్యాఖ్యలు చేశారు. బిజెపి జై శ్రీరాం అనే నినాదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఇదే సమయంలో హర హర మహాదేవ్ అనే నినాదాన్ని ఎందుకు చెప్పరని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శివుడు.. రాముడు ఇద్దరూ తమ దేవుళ్ళని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ.. శివుడిని పేదల దేవుడిగా.. రాముడిని ధనికుల దేవుడిగా ఆయన చెప్పడం చర్చకు దారితీస్తోంది.రేవంత్ వ్యాఖ్యలను చూస్తే దేవుళ్ళపై చేసినట్టుగా మాత్రమే లేదు. రాజకీయ నేపథ్యంతో కూడి ఉన్న మాటలుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. ఆయన మాట్లాడిన మాటల్లో బిజెపి రాజకీయ నినాదాలు కనిపించాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు కనిపించాయి. సంపన్న వర్గాలతో బిజెపికి ఉన్న అనుబంధాన్ని ఆయన ఒక్కొక్కటిగా వివరించడం రాజకీయంగా సంచలనం కలిగించింది. ఒక వైపు బిజెపి జై శ్రీరామ్ అనే నినాదాన్ని తమ రాజకీయ ప్రతీకగా చూపిస్తోంది. కానీ ఈ విషయాన్ని పదేపదే రాజకీయ అంశంగా రేవంత్ ప్రస్తావించడం ఇక్కడ గమనార్హం.హిందూత్వ రాజకీయాల్లో విభజన తీసుకు రావడానికి కాంగ్రెస్ పార్టీ శివుడు, రాముడు అనే ఫార్ములాను గట్టిగానే ప్రయోగిస్తోంది. తాజాగా రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియా చర్చల్లో నిర్మోహమాటంగా ఈ విభజన ప్రచారంచేశారు. భారతీయ జనతా పార్టీ హిందూత్వ అజెండా, ముఖ్యంగా రాముడి పేరుతో సాధిస్తున్న రాజకీయ ఆధిక్యానికి ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ సరికొత్త నరేటివ్‌ను తెరపైకి తెస్తోంది. శివుడు పేదల దేవుడని, రాముడు ధనికులు లేదా అధికార వర్గాల దేవుడని విభజించి మాట్లాడటం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంటి నేతలు జాతీయ వేదికలపై దీనికి ప్రచారం కల్పించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ వాదన వెనుక కాంగ్రెస్ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీ సమగ్ర హిందూత్వ ఓటు బ్యాంకును ఏకపక్షంగా ఢీకొట్టడం అసాధ్యమని భావిస్తున్న తరుణంలో, హిందూ విశ్వాసాల అంతర్గతంలోనే ఒక వర్గ పోరాటాన్ని రగిలించే ప్రయత్నమిది. సామాజిక న్యాయం, బడుగు-బలహీన వర్గాల ప్రాతినిధ్యం అనే వామపక్ష, సోషలిస్టు సూత్రాలను నేరుగా దేవుళ్లకు ఆపాదించడం ద్వారా శైవ-వైష్ణవ చీలికను తీసుకురావాలని కాంగ్రెస్ భావిస్తోంది. తద్వారా రాముడి చుట్టూ బీజేపీ నిర్మించిన రాజకీయ కోటను, శివుడిని సామాన్యుడి ప్రతినిధి గా చూపిస్తూ కూల్చవచ్చనేది ఆ పార్టీ వ్యూహకర్తల ఆలోచన.భారతీయ సనాతన సంస్కృతిలో హరిహరుల మధ్య ఎలాంటి భేదం లేదన్నది శతాబ్దాలుగా ప్రజల నమ్మకం. శివాయ విష్ణు రూపాయ.. శివ రూపాయ విష్ణవే అనే ఆధ్యాత్మిక సత్యాన్ని రాజకీయ మైలేజీ కోసం విచ్ఛిన్నం చేయడం సమాజంలో లేని విభజనలను సృష్టించడమే అవుతుంది. రాముడిని కేవలం ఒక వర్గానికో లేదా ధనికులకో పరిమితం చేయడం పురాణాలను, చరిత్రను వక్రీకరించడమేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. శబరి ఎంగిలి పండ్లను ఆరగించిన రాముడు, గుహుడిని సోదరుడిగా కౌగిలించుకున్న రాముడు ఎన్నడూ రాజసానికి మాత్రమే ప్రతీక కాదు. అదే సమయంలో, శివుడికి పేదరికాన్ని ఆపాదించడం కూడా హిందూ తాత్వికతను సంకుచితం చేయడమే. శివుడు సకల చరాచర సృష్టికి అధిపతి అయిన పరమేశ్వరుడు; ఆయన నిరాడంబరత అనేది త్యాగం, లయకారక లక్షణానికి చిహ్నమే తప్ప సామాజిక దారిద్ర్యానికి సంకేతం కాదు.రాజకీయ లబ్ధి కోసం భక్తుల హృదయాల్లో కొలువైన దైవాలను ధనిక-పేద వర్గాలుగా విభజించడం అనేది భారతీయ జీవన విధానంపై తీవ్రమైన అవగాహనా రాహిత్యాన్ని ప్రదర్శించడమే అవుతుంది. బీజేపీ హిందూత్వ రాజకీయాలను ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ తీసుకుంటున్న ఈ 'సాఫ్ట్-హిందూత్వ ప్లస్ క్లాస్ వార్' వ్యూహం ఆ పార్టీకి లాభం కంటే నష్టమే ఎక్కువ చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలవడానికి ప్రజా సమస్యలు, నిరుద్యోగం, పాలనా వైఫల్యాలు వంటి అంశాలపై పోరాడటం ప్రజాస్వామ్య లక్షణం. రాముడిని రాజకుమానికి చెందిన దేవుడిగా మాత్రమే చూడటం వల్లే రేవంత్ అలాంటి వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. రామాయణంలో రాముడి జీవితంలో రాజులు.. రుషులు మాత్రమే కాదు.. గిరిజనులు.. సామాన్యులు.. వనవాసులు.. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారు. శబరి.. గుహుడు.. ఇలాంటివారు రాముడు జీవితంలో ఉన్నారు. రాముడు జీవితంలో సామాజిక హోదా కంటే భక్తి. అనుబంధం.. ధర్మం అంటే అంశాలు ఎక్కువ కనిపిస్తూ ఉంటాయి. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యను కేవలం రాజకీయపరంగానే చూడాల్సి ఉంటుంది. మొత్తం రామాయణ సంప్రదాయాన్ని వివరించే సమగ్ర నిర్వచనం అసలు కాదు.శివుడిది నిరాడంబరమైన రూపం. భస్మాన్ని ధరిస్తాడు. కైలాసంలో నివాసం ఉంటాడు. భూత గణాలతో అనుబంధాన్ని కొనసాగిస్తాడు. శివుడిని సామాన్యులకు దగ్గరగా చూపించే భక్తి సంప్రదాయాలు అనేకం ఉన్నాయి. అందువల్లే శివుడిని సామాన్య దేవుడిగా రేవంత్ రెడ్డి చెప్పి ఉంటారు. కానీ శివుడిని కేవలం పేదలకు మాత్రమే చెందిన దేవుడిగా చెప్పడం కూడా హిందూ తత్వంలోని విస్తృతమైన శివ స్వరూపాన్ని పరిమితం చేసినట్టు అవుతుంది.. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ కోణంలోనే కనిపిస్తున్నాయి. కానీ హరిహరుల మధ్య గీత గీసే స్థాయి ఆయనకు లేదు. ఆయన అలాంటి వ్యాఖ్యలు చేసినంత మాత్రాన రాముడిని ధనవంతులు మాత్రమే కొలవరు. శివుడిని పేదలు మాత్రమే పూజించరు.

## మహిళా స్వయం ఉపాధికి ఎస్పీఎం సీఎస్ఆర్ ప్రోత్సాహం

## భట్టుపల్లిలో 45 రోజుల కుట్టు శిక్షణ పూర్తి



కాగజ్‌నగర్ మండలం, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ (ఎస్పీఎం) సీఎస్ఆర్ కార్యక్రమాల ఆధ్వర్యంలో భట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. స్పర్శ్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో మొత్తం 75 మంది మహిళలు పాల్గొని శిక్షణను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీఎం మానవ వనరులు, పారిశ్రామిక సంబంధాల విభాగం జనరల్ మేనేజర్ ఎం.ఎస్. గిరి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. శిక్షణ పొందిన మహిళలతో మాట్లాడి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. మహిళలు తమ నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితికి తోడ్పడాలని తెలిపారు. భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాల మహిళలకు మరిన్ని నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సీఎస్ఆర్ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీఎం ఉప మేనేజర్ మనోహర్, స్పర్శ్ సోషల్ ఫౌండేషన్ ప్రతినిధులు సుశీల, శివ, సమాచార హక్కు రక్షణ చట్టం కొమురం భీం జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్, శిక్షణ పొందిన మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మార్వో



వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్లో స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ లోని వంట గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సక్రమంగా అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల హాజరు పట్టీలను, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎంత శ్రద్ధ తీసుకుంటుందో ఈ తనిఖీ తెలియజేస్తుందని అలాగే, హాస్టల్ నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలని ఎమ్మార్వో వెంకటస్వామి ఆదేశించారు. హాస్టల్ వార్డెన్‌కు, ఇతర సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

### ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

### ఘనంగా ముగిసిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : తెలంగాణలోని విద్యా రంగంలో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యా రంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు సూచించారు.అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు సెప్టెంబర్ 30న అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం విద్యా రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, డిగ్రీ, పీజీ కళాశాలలు, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సమగ్రంగా కల్పించాలని డిమాండ్ చేశారు. "భారతదేశంలో విద్యార్థి ఉద్యమాలకు ఎఐఎస్ఎఫ్ సుదీర్ఘమైన, ఘనమైన చరిత్ర కలిగి ఉంది. స్వాతంత్ర్య పోరాటం నుండి నేటివరకు విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఉచిత సమగ్ర విద్య, సామాజిక న్యాయం కోసం పోరాడటంలో ఎఐఎస్ఎఫ్ ఎల్లప్పుడూ ముందుపీఠిన నిలిచింది" అని కొనియాడారు.?దేశంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు, విద్యారంగాన్ని కాపాడుకునేందుకు విద్యార్థి లోకం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. 90 ఏళ్ల పోరాట స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా విద్యావ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ తన పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని స్పష్టం చేశారు.బాలవికాస కేంద్రంలో జరిగిన సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం నివారణకు బాధ్యతతో సమిష్టిగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర)మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, కళాశాలల ప్రతినిధులు సమష్టిగా బాధ్యత తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నివారణపై జిల్లా అధికారులు, కళాశాలల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగం నివారణకు చేపడుతున్న చర్యలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వినియోగం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ డి. జానకీ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అన్ని కళాశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని అధికారులు సూచించారు. ఇప్పటికే పలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాలల ప్రతినిధులు తెలిపారు.ప్రత్యేకంగా మెడికల్, ఇంజినీరింగ్, యూనివర్సిటీలు, ఇతర ప్రొఫెషనల్ కళాశాలల్లో విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాల సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జాతీయ రహదారులు, ముఖ్యంగా ఎన్‌హెచ్-44 పరిధిలోని బాలానగర్ తదితర ప్రాంతాల్లో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, అదనపు ఎస్.పి ఎన్. బి రత్నం, మున్సిపాల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, విద్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్, వివిధ విద్య సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట స్థలంలో భూమి పూజ కార్యక్రమం

### చెరువు కట్టపైన దర్గా సమీపంలో ఏర్పాటు

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర);-పర్వతగిరి 9మండలంలోని సాంఘిక 8 అన్నారం గ్రామంలోని చెరువు కట్టపైన దర్గా సమీపంలో గల మెట్ల పై బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట చేయు స్థలంలో ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ గారు మాట్లాడుతూ, బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట గ్రామ సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన అడుగు అని, గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ ఐక్యతకు, సమైక్యతకు నిదర్శనమని అన్నారు. వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి గారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, తాను సదా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పెల్లి మహేందర్, ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత సారయ్య గారు, వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు, బీజేపీ నాయకులు మరియు రిపోర్టర్ గొల్లపల్లి సంతోష్ కుమార్, విద్యుత్ ఉద్యోగి పెండ్యాల దయాకర్‌వార్డు సభ్యులు రాపోలు అనిత రవీందర్, ముంజంపల్లి నాగరాజు, గాడి పెల్లి రాజబాబు, బత్తిన జలంధర్, కొండేటి కొమరమ్మ రామచందర్,, కారోబార్ గుండ యాకయ్య, వాటర్ మెన్ రామచందర్, తంగళ్ళపల్లి రవీంద్ర చారి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకారం అందించారు.

## జలసిరి కార్యక్రమంపై అధికారులు, సర్పంచులతో వీడియో కాన్ఫరెన్స్



వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర);-పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో జలసిరి కార్యక్రమం అమలుపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జలసిరి కార్యక్రమం కింద చేపడుతున్న నీటి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, చెరువులు, కుంటలు, ఫామ్ పాండ్లు మరియు ఇతర నీటి వనరుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే గ్రామాల వారీగా అవసరమైన నీటి సంరక్షణ పనులను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే అక్టోబర్ 2వ తేదీన అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి VB G RAM + లో గుర్తించిన పనుల తీర్మానంలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీణా శంకర్ నాయక్,ాూాా, జుజ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు - వీణా౼ఖుతీజుష్ఘుస్త్రఅతీఅ

## పర్వతగిరిలో కంది పప్పు మిల్లు ఏర్పాటుకు స్థల పరిశీలన అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

వరంగల్ జిల్లాప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని కొంకపాక, పర్వతగిరి మార్కెట్ యార్డులను క్షేత్ర స్థాయి అధికారులతో సందర్శించారు. వీవోల సభ్యులతో కలిసి ఆర్గానిక్ పప్పు దినుసులు, మిల్లెట్స్, మిల్లు,అరటి,మరియు మోదుగు ఆకుల తో విస్తరులు, టిఫిన్ ప్లాట్,తదితర ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లును ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా పంటలకు విలువ జోడించడంతో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు. మిల్లు ఏర్పాటుకు అవసరమైన స్థలం,వివో బిల్డింగ్ కు స్థల పరిశీలన, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, ఉట్టి తండా అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత సరిగా పాటించకపోవడంపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు యూనిఫాం తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు.శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా ఉండేలా ఆయాలు చూడాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్‌వాడీ టీచర్లకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని అంగన్‌వాడీ సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఉట్టి తండ లోని బుద్ధి మాధ్యమం తో ఉన్న పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలకరించి వారిని భవిత సెంటర్ల కు పంపించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు..ఈ కార్యక్రమం లో డీఆర్డీవో నాగపద్మజా,జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వత గిరి తహసిల్దార్ వెంకటస్వామి,ఎంపీడీవో తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## రాంనగర్ సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30,(విజన్ ఆంధ్ర)మహిళ, శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో బుధవారం మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సెక్టార్ లో పోషణ మాసం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, సి డి పి ఓ విష్ణుప్రియ, సూపర్‌వైజర్ జ్యోతి లతో కలిసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రారంభ విద్యపై అవగాహన మరింత పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.సి. సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కుటుంబానికి గ్రామ శాఖ అండ: రూ.11,500 ఆర్థిక సాయం, బియ్యం అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ పై (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త సుదనబోయిన వెంకన్న మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి పట్ల బేతోలు బిఆర్ఎస్ గ్రామ శాఖ తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. బుధవారం శోకసంద్రంలో ఉన్న వెంకటమ్మ కుటుంబ సభ్యులను పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బాసటగా నిలుస్తూ రూ.11,500/- నగదు ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ పటిష్టతకు నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్త కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా నిలవడం తమ బాధ్యత అని, మాతృవియోగంతో బాధపడుతున్న ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వెంకటమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బేతోలు గ్రామ శాఖ స్థానిక నాయకులు షేక్ ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్, అనపర్తి మదన్ సిరికొండ కృష్ణ ఏర్పుల హుస్సేన్ గద్దపాటి వేణు జిన్నుక ఎల్లయ్య తో పాటు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలకు ఘన సన్మానం

### షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్



షాద్ నగర్, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర): షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కోసం చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 5వ ఏబీ దినోత్సవం సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాటు సఫాయిమిత్ర సురక్షా సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పాల్గొని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. పట్టణ పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందించారు. వారి ఆరోగ్యం, సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. హెల్త్ క్యాంప్‌లో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొప్పునూరి ప్రవీణ్, దిలీప్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఒ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి**

**పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలిజిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర):జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మండల వ్యాప్తంగా ప్రజలకు మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించడం కోసం సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని షెడ్యూల్ ప్రకారం మెడికల్ క్యాంపులో నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్య సంస్థలలో పిల్లలకు వంట చేసే సిబ్బందికి కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అట్టి నివేదికలో తమకు సమర్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, గర్భిణీలకు పిల్లలకు బాలింతలకు సంబంధించిన టీకాలు క్రమం తప్పకుండా వేయాలని, మాతా శిశు మరణాలను అరికట్టాలని, హాస్పిటల్ కి వచ్చే ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ మెడిసిన్ రిజిస్టర్ లను అటెండెన్స్ రిజిస్టర్లు తనిఖీ చేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ల వారీగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, పిల్లలకు వ్యాక్సిన్ షెడ్యూల్ ప్రకారం వేయాలి, బోద కాలు, గర్భ సంచీ క్యాన్సర్ ల నివారణ చర్యలు తీసుకోవాలని, సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏమైనా వసతులు, సౌకర్యాల ఇబ్బందులు లేకుండా చూసుకోవన్నారు, అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రతి తరగతి గదిని తనిఖీ చేసి పిల్లలతో స్వయంగా మాట్లాడి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై వారిని అడిగి తెలుసుకున్నారు, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని ప్రతి సబ్జెక్టుపై నాలెడ్జి పెంచుకోవాలని సూచించారు, ప్రతి విద్యార్థినీ ,విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ లోనే భవిష్యత్తు కార్యాచరణ పై అడుగులు పడతాయని గుర్తుకు చేశారు, పిల్లలు ,ఉపాధ్యాయుల హాజరు శాతం పూర్తిగా నమోదయ్యే విధంగా ప్రిన్సిపల్ చర్యలు తీసుకోవాలని, ఇంగ్లీష్ ప్రతి సబ్జెక్టు పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వంద శాతం ఉత్తీర్ణత పొందే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మదర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, నెల్లికుదురు తహసిల్దార్ నరేష్, కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి, ప్రాథమిక వైద్యశాల అధికారి, తదితరులు ఉన్నారు.

## భూత్పూర్ జడ్.పి. ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర)?భూత్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాసా)ను బుధవారం రోజున స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న పరిశుభ్రతా (శానిటేషన్) కార్యక్రమాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.?అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారి చదువు, విద్యా పురోగతి మరియు పాఠశాలలో అందిస్తున్న విద్యా సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఉన్న అవగాహనను పరిశీలించారు.?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుంచే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. సమయాన్ని వృథా చేయకుండా బాగా చదువుకుని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సరైన ప్రణాళికతో చదివితే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.?పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## తల్లీపిల్లలకు పౌష్టికాహార మందుల పంపిణీ

### రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ రోటరిక్లబ్ ఆధ్వర్యంలో తల్లీపిల్లలకు పౌష్టికాహార మందులను పౌడర్ డబ్బాలను అందజేశారు. అధ్యక్షులు దూదికట్ల సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి శంతన్ రామరాజు, డిస్ట్రిక్ట్ లీడర్ వద్దుల సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా దూదికట్ల సత్యం మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ సూచనల ప్రకారం ఈరోజు తల్లీ నవజాత శివుల సహాయార్థం ఈకార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. సమాజంలో ఎంతోమంది నిరుపేద మహిళలు సరైన పోషకహారం లేక పోవడంతో రోగాలబారిన పడుతున్నారని అన్నారు. నవజాత శిశువులు సైతం తమ ఎదుగుదలకు కావాల్సిన బలవర్ధకమైన ఆహారం అందక శారీరక ఆవలక్షణాలకు లోను కావడం, మృత్యువాత పడటం జరుగుతోందని తీవ్రఆవేదన వ్యక్తంచేశారు. ఈసామాజిక రుగ్మతను రూపు మాపేందుకు రోటరీక్లబ్ ఈ బృహత్తర ఆరోగ్య కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మందులు, ప్రోటీన్ పౌడర్ జార్లు, విటమిన్ మాత్రలు, పాల డబ్బాలు తదితర వాటిని అందజేశామన్నారు. వీటి ద్వారా తల్లీ పిల్లలు బలంతో పాటు రోగనిరోధక శక్తితో శారీరకంగా, మానసికంగా ఉంటారని అన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో పీజీ మెడికల్ ర్యాంకు సాధించిన మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఈగ శ్రీనివాస్ రమ్యల కుమార్తె కిరణ్మయిని ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ముల్లంగి మోహన్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ వేమిశెట్టి కిషోర్ కుమార్, డిస్ట్రిక్ట్ లీడర్ బిక్కి వెంకటేశ్వర్లు, సాధు మహిపాల్ రెడ్డి, వల్లాల రమేష్, బోయినిపల్లి సతీష్ రావు, అచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

### నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గానికి ఘన సన్మానం



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర)హసన్పర్తి పీఏసీఎస్ సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ పింగళి వెంకటరెడ్డి తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చినప్పటికీ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంటల కొనుగోలు తదితర అంశాల్లో ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు, కుట్రలను నమ్మవద్దని ఎమ్మెల్యే సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. పీఏసీఎస్‌లు రైతులకు ఆర్థికంగా, వ్యవసాయపరంగా అండగా నిలిచే కీలక సంస్థలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు రుణాలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన సేవలు సకాలంలో అందేలా పాలకవర్గం పనిచేయాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ నూతన చైర్మన్ పింగళి వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, 66వ డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,మల్లారెడ్డిపల్లి పాక్స్ చైర్మన్ కుమార్,జిల్లా,మండల,డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్లలో రేవంత్ రెడ్డి సభ

### జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ అరెస్టు మొదలయ్యాయి. జిల్లాలో బుధవారం సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ యూత్ , మాజీ సర్పంచ్‌లను సైతం తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు, సర్పంచులు వినూత్న నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్లోనే పండ్లు తోముకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తీరుకు, అక్రమ అరెస్టు నిరసన గా ఆందోళన చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తూ సిరిసిల్లలో కేటీఆర్ పై కక్షతో సభ పెట్టారని మండిపడ్డారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ఇష్టమైన ఆసక్తులపై అభిరుచి అవసరం**

**వయోవృద్ధుల దినోత్సవ వీక్ లో భాగంగా యోగ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వీక్ లో భాగంగా మహిళా, శిశు, దివ్యాంగుల, సీనియర్ సిటిజెన్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ఇండోర్ మైదానంలో నిర్వహించిన యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వీక్ లో భాగంగా వివిధ క్రీడా పోటీలు, వైద్య శిబిరాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉండేందుకు వయోవృద్ధులు ప్రతినిత్యం యోగ, నడక సాధన చేయాలన్నారు. పుస్తకాలు చదవడం, నచ్చిన పాటలు వినడం, ఇతర హాబీలతో జీవిత చరమాంకాన్ని వృద్ధులు సంతోషంగా గడపాలని సూచించారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలోనూ ధ్యాన, యోగ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెల్ ఫోన్స్ చూడడం తగ్గించాలని, కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపితే ఆనందమయమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు బాయ్స్ హై స్కూల్ నుండి ఇండోర్ సేడియం వరకు విద్యార్థులు, వయోవృద్ధులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా సంక్షేమ అధికారి సునంద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు అయ్యపు రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, డీసీపీఓ నరసింహ, యోగ శిక్షకులు గాయత్రి, డాక్టర్ సురేఖ, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## డోకూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీలు

### పంచాయతీ కార్యాలయం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం, కేజీబీవీలో విద్యా, మౌలిక సదుపాయాల తనిఖీ



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర)దేవరకద్ర మండలం డోకూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం పర్యటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ శివారులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ వివిధ రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య, హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, గ్రామ పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలు చేసి అమలు చేయాలని సూచించారు. గ్రామంలోని డ్రైన్లు, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించారు. తెలుగు ఉపాధ్యాయుడు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించిన ఆమె, దీనిపై సాయంత్రంలోపు నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠ్యాంశాలపై మంచి పట్టు సాధించాలని సూచించారు. పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, భోజనం నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు, విద్యాబోధన తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాబోధనలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం మూసి ఉండటాన్ని గమనించారు. కేంద్రం మూసి ఉండటానికి గల కారణాలను సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ టీచర్ కొన్ని రోజులుగా విధులకు హాజరు కావడం లేదని సూపర్‌వైజర్ వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సంబంధిత అంగన్వాడీ టీచర్, సూపర్‌వైజర్, పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం దేవరకద్ర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని సందర్శించిన కలెక్టర్, నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఏ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను నెలరోజుల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కేజీబీవీ ప్రత్యేక అధికారి అనురాధ తెలిపారు. కేజీబీవీలోని వంటగది, స్టోర్‌రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వంటల్లో నాణ్యమైన కూరగాయలను వినియోగించాలని సూచించారు. కూరగాయలను నిల్వ ఉంచిన షెల్ఫ్‌ను పరిశీలించి, డైట్ మెనూను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, వారి విధుల వివరాలను కూడా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ ఆరో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వెంట డోకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### సింగరేణిలో బ్యాక్‌లాగ్ ఖాళీలు భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



హైదరాబాద్, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర)సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్ సమక్షంలో అసోసియేషన్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, అధికారుల సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కుల వివక్షకు గురవుతున్నామని, క్రమశిక్షణ చర్యల పేరుతో వేధింపులు పెరుగుతున్నాయని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు త్రైపాక్షిక సమావేశాలు ఏర్పాటు చేయాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఏ గ్రేడ్ సర్వేయర్ పోస్టులతో పాటు సింగరేణి విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న హిందీ పండిట్ పోస్టులను భర్తీ చేయాలని కోరాయి. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీలో రిజర్వేషన్ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నిర్వహించిన రివ్యూ సమావేశంలో సింగరేణి యాజమాన్యం తరఫున చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్, డైరెక్టర్ (ఈఎన్‌ఎం) తిరుమలరావు, జనరల్ మేనేజర్లు కిరణ్ కుమార్, మురళీధర్, అజయ్ కుమార్, జనరల్ మేనేజర్ (సీడీఎన్) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, అధికారుల సమస్యలు, రిజర్వేషన్ అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ తదితర అంశాలపై చర్చ జరిగినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, ప్రధాన కార్యదర్శి గంగారం లింగమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆరేపల్లి రామచందర్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కెల కృష్ణ, బడికెల కృష్ణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ దామెర ప్రవీణ్ కుమార్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ జనగామ నరసయ్య, ఆర్. జీవన్, కేంద్ర కమిటీ కార్యదర్శి మధు కృష్ణ, ఉమేందర్, రాజకుమార్, వట్టి సాగర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సింగరేణి చీఫ్ లైజన్ అధికారులు దుర్గం రామచంద్ర, కృష్ణయ్య, వివిధ ఏరియాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ లైజన్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# వానకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

# రైతుల కు ఇబ్బంది రాకుండా చూడండి: అదనపు కలెక్టర్ ఆదేశాలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)ఖరీఫ్ (వానాకాలం) 2026--27 వరి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం--అక్టోబర్ 1 నుంచి కొనుగోలు కేంద్రాల ప్రారంభం చేసి ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆదేశించారు.బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఖరీఫ్ (వానాకాలం) 2026--27 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు అందరితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.ఖరీఫ్ సీజన్ లో మొత్తం 424 కొనుగోలు కేంద్రాలలో 3లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందనే అంచనా వేస్తున్నట్లు, అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ స్కేల్స్, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు తదితర అవసరమైనపరికరాలనుసమకూర్చాలని అవసరమైన సంఖ్యలో హమాలీ కార్మికులను అందుబాటులో ఉంచాలని, ధాన్యం రాకకు అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ (వానాకాలం) 2026--27 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 1 నుండి ప్రారంభించాలని ఆదేశించారు.పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత కొనుగోలు సంస్థలు తమ పరిధిలో అందుబాటులో ఉన్న గోదాములు, నిల్వ స్థలాలను ముందుగానే గుర్తించి, మొత్తం నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న స్థలం మరియు అదనంగా అవసరమైన నిల్వ సామర్థ్య వివరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలు, వరదలకు గురయ్యే ప్రాంతాల్లోౖరాజలు ఏర్పాటు చేయకుండా, అవసరమైతే ప్రత్యామ్నాయ సురక్షిత ప్రదేశాలను గుర్తించి అక్కడ ౖరాజలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సన్నరకం వరి ధాన్యం కోసం ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్రత్యేకంగా కొనుగోలు చెయ్యాలని, ప్రభుత్వం నిర్దేశించిన 7 వంగడాలకు సన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలుకు 500 బోనస్ లభిస్తుందని అగ్రికల్చర్ అధికారులు ఈ 7 వంగడాల గ్రేడింగ్ ఇవ్వాలని, సన్నదాన్యం గన్నీలలో నింపిన తరవాత ప్రత్యేకంగా మార్కింగ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ మండలాల వారీగా ఖరీఫ్ వరి పంట కోతల షెడ్యూల్‌ను సిద్ధం చేసి, గ్రామాల వారీగా వరి కొనుగోలు అంచనా మరియు కోతల సమయ వివరాలను ముందుగానే అందించాలని సూచించారు.

రైతులు తీసుకువచ్చే ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం మరియు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అనవసర జాప్యం లేకుండా స్వీకరించాలని సూచించారు,ౖరాజల వద్ద ధాన్యం పేరుకుపోకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా రవాణా మరియు నిల్వ ఏర్పాట్లను సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలు, సకాలంలో ధాన్యం తరలింపు మరియు రైతులకు సౌకర్యవంతమైన కొనుగోలు ప్రక్రియకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.



కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేరకు గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు తదితర సామగ్రిని ముందుగానే సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు అవసరమైన స్థలాన్ని ముందుగానే గుర్తించఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

రాజెజ గోదాములు,ాావీజ గోదాములు, ఇతర ప్రభుత్వ/అందుబాటులో ఉన్న నిల్వ సౌకర్యాలను వినియోగించుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ఈ ఖరీఫ్ కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపి కృష్ణ, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, లీగల్ మెట్రాలజీ అధికారురి, ఏంవిఐ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ (వానాకాలం) 2026--27 వరి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం--అక్టోబర్ 1 నుంచి కొనుగోలు కేంద్రాల ప్రారంభం చేసి ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆదేశించారు.

బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఖరీఫ్ (వానాకాలం) 2026--27 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు అందరితో సమన్వయ సమావేశం నిర్వహించారు.

**ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...**

ఖరీఫ్ సీజన్ లో మొత్తం 424 కొనుగోలు కేంద్రాలలో 3లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందనే అంచనా వేస్తున్నట్లు, అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ స్కేల్స్, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు తదితర అవసరమైన పరికరాలను సమకూర్చాలని అవసరమైన సంఖ్యలో హమాలీ కార్మికులను అందుబాటులో ఉంచాలని, ధాన్యం రాకకు అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ (వానాకాలం) 2026--27 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 1 నుండి ప్రారంభించాలని ఆదేశించారు.

పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత కొనుగోలు సంస్థలు తమ పరిధిలో అందుబాటులో ఉన్న గోదాములు, నిల్వ స్థలాలను ముందుగానే గుర్తించి, మొత్తం నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న స్థలం మరియు అదనంగా అవసరమైన నిల్వ సామర్థ్య వివరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాలు, వరదలకు గురయ్యే ప్రాంతాల్లోౖరాజలు ఏర్పాటు చేయకుండా, అవసరమైతే ప్రత్యామ్నాయ సురక్షిత ప్రదేశాలను గుర్తించి అక్కడౖరాజలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

సన్నరకం వరి ధాన్యం కోసం ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్రత్యేకంగా కొనుగోలు చెయ్యాలని, ప్రభుత్వం నిర్దేశించిన 7 వంగడాలకు సన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలుకు 500 బోనస్ లభిస్తుందని అగ్రికల్చర్ అధికారులు ఈ 7 వంగడాల గ్రేడింగ్ ఇవ్వాలని, సన్నదాన్యం గన్నీలలో నింపిన తరవాత ప్రత్యేకంగా మార్కింగ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

వ్యవసాయ శాఖ మండలాల వారీగా ఖరీఫ్ వరి పంట కోతల షెడ్యూల్‌ను సిద్ధం చేసి, గ్రామాల వారీగా వరి కొనుగోలు అంచనా మరియు కోతల సమయ వివరాలను ముందుగానే అందించాలని సూచించారు.

రైతులు తీసుకువచ్చే ధాన్యంలో నిర్దేశిత తేమ శాతం మరియు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అనవసర జాప్యం లేకుండా స్వీకరించాలని సూచించారు,ౖరాజల వద్ద ధాన్యం పేరుకుపోకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో తరలించేలా రవాణా మరియు నిల్వ ఏర్పాట్లను సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలు, సకాలంలో ధాన్యం తరలింపు మరియు రైతులకు సౌకర్యవంతమైన కొనుగోలు ప్రక్రియకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేరకు గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు తదితర సామగ్రిని ముందుగానే సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు అవసరమైన స్థలాన్ని ముందుగానే గుర్తించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేందుకు అవసరమైన మేరకు తగినన్ని లారీలను ముందుగానే సమకూర్చి, అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

రాజెజ గోదాములు,ాావీజ గోదాములు, ఇతర ప్రభుత్వ/అందుబాటులో ఉన్న నిల్వ సౌకర్యాలను వినియోగించుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ ఖరీఫ్ కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపి కృష్ణ, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, లీగల్ మెట్రాలజీ అధికారురి, ఏంవిఐ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలి

### ఉన్నత స్థానానికి చేరుకుని సొంత గ్రామాలకు సేవలందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### వేలేరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ)ని సందర్శించినజిల్లా కలెక్టర్



కలెక్టర్హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 ( విజన్ ఆంధ్ర) విద్యార్థినులు క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా వేలేరు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో ఏవైనా ఇబ్బందులున్నాయా అని కలెక్టర్ ఉపాధ్యాయులు, విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ను పరిశీలించి టైం ప్రకారంగా క్లీన్ చేయించాలన్నారు. మెనూ ప్రకారం కూరగాయలు, నిత్యావసర సరకులు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోని అన్ని ఫ్యాన్లు పనిచేస్తున్నాయా అని ఆరా తీశారు. డార్మెట్రి రూమ్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఒక్కో దార్మెట్రి లో ఎంతమంది ఉంటున్నారని అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... విద్యార్థినులు ఉన్నత స్థానానికి చేరుకుని సొంత గ్రామాలకు సేవలందించాలన్నారు. డార్మెట్రీలలోకి దోమలు రాకుండా అన్నీ రూమ్ లకి మెష్ ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. వి.గిరిరాజు గౌడ్, తహసీల్దార్ కోమి, జిసిడివో సునీత, ఎంపీడీవో కిషన్,ఎంఈఓ చంద్రమౌళి, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

### హనువకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపి సేవలకు సంబంధించిన రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎంతమంది వైద్యులు, సిబ్బంది ఉన్నారు, ఎంతమంది విధులకు హాజరయ్యారని అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్ లో నమోదు చేసిన అటెండెన్స్ ని కలెక్టర్ పరిశీలించారు. మీ ప్రమాణం యాప్ లో ఏయే వివరాలు నమోదు చేస్తున్నారని అడిగారు. లాబొరేటరీ రూమును పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డు ను కలెక్టర్ సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న పేషంట్లతో వైద్య సేవలు గురించి ఆరా తీశారు. వారి ఆరోగ్య సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో అందించే వైద్య సేవలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మేఘన, తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



నారాయణపేట, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట జిల్లా పరిధిలోని అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ బస్వరాజు కూతురు జి. కావ్య శ్రీ ఎంబీబీఎస్ సీటు వచ్చినందుకు నారాయణ పేట జిల్లా ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ అమ్మాయి ఆర్విఎం సిద్దిపేట మెడికల్ కాలేజీలో జాయిన్ అయ్యారు. భవిష్యత్ లో ఉన్నత చదువులు చదివి గొప్ప డాక్టర్ అయి ప్రజా సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ దేవేందర్, మొగలప్ప, శివారెడ్డి,సతీష్, ఆనంద్, కొండప్ప,అశోక్, శ్రీహరి,విష్ణు,అశోక్, చంద్రప్ప, వెంకట్ రెడ్డి,నరేష్,రాఘవులు, హన్మంతు, గోపి గౌడ్ , నర్సింలు, నవీన్, రమేష్, గురు,శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం

### శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

### నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



ఊట్కూర్, సెప్టెంబర్ 30 ( విజన్ ఆంధ్ర) పోలీసు శాఖలో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన తిమ్మారెడ్డి అందించిన సేవలు అభినందనీయమని నారాయణపేట ఎస్పి డాక్టర్ వినీత్ అన్నారు. బుధవారం ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ గా గా విధులు నిర్వహిస్తున్న ఎస్ తిమ్మారెడ్డి పదవి విరమణ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందించి శుభాకాంక్షలు తెలిపి ఆయన పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి ఏ ఎస్ ఐ వరకు 37 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించినతిమ్మారెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ స్టాఫ్ కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ భరోసా ఇచ్చారు.తిమ్మారెడ్డి 1989 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, అంచలంచలుగా పీసీ, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ హోదాల్లో పదోన్నతీ పొంది, మొత్తం 37 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలందించి, ఊట్కూర్ పోలీస్ స్టేషన్ నుండి పదవి విరమణ పొందారు. ఆయనకు భార్య నిర్మల ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారని వారు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఆర్ ఐ విజయ్ భాస్కర్, పోలీసు ప్రెసిడెంట్ హెచ్ సి సుధాకర్, ఎస్ఐలు రమేష్, భాగ్యలక్ష్మి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జె. శ్రీనిధికి హెచ్ సి ఏ అండర్-15 రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్‌లో చోటు



నారాయణపేట , సెప్టెంబర్ 30 ( విజన్ ఆంధ్ర) నారాయణపేటలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న ప్రతిభావంతమైన క్రికెట్ క్రీడాకారిణి జె. శ్రీనిధి, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్ సి ఏ) అండర్-15 బాలికల రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్‌కు ఎంపికై పలువురి మన్ననలు పొందుతున్నారు. బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్, వైస్ ప్రిన్సిపాల్ రవి, రాజేష్ గౌడ్, విద్యార్థిని శ్రీనిధి ని అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచిన్న వయసులోనే క్రికెట్‌లో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయి ఎంపికకు చేరుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు నారాయణపేట క్రికెట్ వర్గాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమని, భవిష్యత్తులో శ్రీనిధి మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు, నారాయణపేటకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.శ్రీనిధి సాధించిన ఈ ఘనత నారాయణపేటలోని ఇతర బాలికలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందనిఅన్నారు.

## గురుకుల పాఠశాలలో పరిశుభ్రత ప్రాధాన్యతనివ్వాలి

### వసతులు బాగుండేలా చర్యలు చేపట్టాలి

### టైం టేబుల్ ప్రకారం సిలబస్ పూర్తి కావాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### వేలేరులోని రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర)గురుకుల పాఠశాలలో పరిశుభ్రత ప్రాధాన్యత నివ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రం లోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి ఈరోజు ఎం బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు.. వంటలు ఎలా ఉంటున్నాయి, టీచర్లు అందరూ వస్తున్నారా అని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో, కళాశాలలోని తరగతి గదులు, డార్మెట్రీ వసతులను కలెక్టర్ పరిశీలించారు. అన్నీ గదుల్లో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఫ్యాన్ లు ఉన్నాయా అని ఆరా తీశారు. దోమలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు డార్మెట్రి, టాయిలెట్స్ శుభ్రం చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తున్నారా, టైం టేబుల్ ప్రకారం అన్నీ తరగతులు జరుగుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. వంట గదిని సందర్శించి వంట పదార్థాలు ఎలా ఉన్నాయని తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... టైం టేబుల్ ప్రకారం అన్నీ తరగతుల సిలబస్ ను ఉపాధ్యాయులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మెట్రీ గదులకు మెష్ డోర్ లను ఏర్పాటు చేయాలన్నారు. వసతులు బాగుండేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలను నాణ్యతతో అందించాలన్నారు.కూరగాయలు, నిత్యావసరాలు తాజాగా, నాణ్యతగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి, తహసీల్దార్ కోమీ, వైస్ ప్రిన్సిపల్ సజన, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో పారుపల్లి విద్యార్థుల విజయఢంకా

### మూడు విభాగాల్లోనూ ప్రథమ బహుమతులు

ముత్తారం,సెప్టెంబరు 30(విజన్ ఆంధ్ర)పీఎం శ్రీ పాఠశాలల జిల్లాస్థాయి పోటీల్లో ముత్తారం మండలం పారుపల్లి పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.మూడు విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు మూడింటిలోనూ ప్రథమ బహుమతులు సాధించారు.జనరల్ నాలెడ్జ్ విభాగంలో ఇనుముల అమర్, స్పెల్లింగ్ పోటీలో నరహరి ఆరాధ్య శ్రీ, కథ చెప్పడంలో పూసాల లక్ష్మి ప్రసన్న ప్రథమ స్థానాలు సాధించారు.ఒకే పోటీలో మూడు విభాగాల్లో పాల్గొని అన్నింటిలోనూ ప్రథమ బహుమతులు సాధించడం పాఠశాల విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని ఉపాధ్యాయులు తెలిపారు. విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం కారణమని పేర్కొన్నారు.

## మంతెన జగన్మోహన్ రావు సమక్షంలో చేరిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ధర్మరావుపేట కు చెందిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఉపసర్పంచ్ నక్క చంద్రమౌళి మంచిర్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా నక్క చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని రానున్న రోజుల్లో నియోజకవర్గం లో మరింత బలోపేతం చేసేందుకు మంతెన జగన్మోహన్ రావు సారథ్యంలో పనిచేస్తామన్నారు.ఈకార్యక్రమంలో మాజీ యంపిపి గడ్డం శ్రీనివాస్, మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్, సీనియర్ నాయకులు చీటి సత్యంరావు, మాజీ యంపిటిసి ముత్తె రాజన్న, మాజీ సర్పంచ్ అంబటిపెల్లి రవీందర్,యస్ సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు కమాలకర్, కార్యదర్శులు దమ్మ సునీల్,జాడి ప్రేంసాగర్, మాజీ పి ఏ సి ఎస్ డైరెక్టర్ నెల్కి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వద్దేపల్లిలో వ్యక్తి ఉరివేసుకొని మృతి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 ( విజన్ ఆంధ్ర ): వద్దేపల్లిలో నేరటి యాదగిరి (40) అనే వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన ఘటనపై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందింది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన నేరటి కోమల ఫిర్యాదు ప్రకారం, ఆమె రెండవ కుమారుడైన నేరటి యాదగిరి గత నాలుగు సంవత్సరాలుగా తన కుటుంబంతో కలిసి వద్దేపల్లిలో రోకల సతీష్ ఇంట్లో అద్దెకు నివసిస్తున్నాడు. యాదగిరికి భార్య రజిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ క్రమంలో 29-09-2026 రాత్రి యాదగిరి మద్యం సేవించి భార్య రజితతో గొడవపడగా, ఆమె పక్కింటికి వెళ్లి నిద్రించింది. అదే రాత్రి సుమారు 11 గంటల సమయంలో యాదగిరి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 30-09-2026 ఉదయం సుమారు 8 గంటలకు కూలి పనికి వెళ్లేందుకు ఇంటికి వచ్చిన రజితకు తలుపు తాళం వేసి ఉండటంతో, తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా యాదగిరి ఉరివేసుకొని మృతి చెంది ఉన్నట్లు గుర్తించింది. అనంతరం ఈ విషయాన్ని ఫోన్ ద్వారా తన అత్త కోమలకు తెలియజేసింది. తన కుమారుడి మృతిపై ఎవరి మీదా ఎలాంటి అనుమానం లేదని కోమల తెలిపినట్లు పేర్కొన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, తదుపరి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనైనది

## సిద్దిపేట రూరల్ లో నిర్వహిస్తున్న భూ సర్వే కు సహకరించండి : కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 30 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)భూముల రీ-సర్వేను మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ కె. హైమావతి సర్వే అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం మరియు దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి - భూ సర్వే, రీ-సర్వే ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభూముల సర్వే చాలా కాలం నుండి పెద్ద సమస్యగా మారిందని గ్రహించిన ప్రభుత్వం భూ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ రి-సర్వే కోసం ఆరు ఏడు లక్షలతో అధునాతన పద్ధతులు సర్వే చేయడానికి రోవర్స్ లను కొనుగోలు చేసిందని, దీనివల్ల అత్యంత ఖచ్చితత్వంతో భూములను కొలిచి పగడ్బందీగా హద్దులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూములలో కొనుగోలు చేయడం అమ్మడం మూలంగా సర్వే నంబర్లలో సబ్ నెంబర్లు మారడం, పట్టా ఒకరిది కబ్జాదారులు ఒకరుగా ఉన్నాయని ఇలాంటి సమస్యలకు ఈ రీ-సర్వేలో



ఖచ్చితమైన పరిష్కారాన్ని సూచిస్తున్నట్లు అందుకుగాను రైతులు, అధికారులకు సహకారం అందించాలని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉన్నందున ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. రీ సర్వే చేపట్టే ముందు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, రైతుల సమక్షంలోనే భూముల సర్వే ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి భూమి హద్దులను, కోఆర్డినేట్లను ఖచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని సూచించారు. రీ సర్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నందున భూముల హద్దులు, కోఆర్డినేట్ల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రీ సర్వే పూర్తయిన అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన మ్యాప్‌ను ఖచ్చితమైన కోఆర్డినేట్లతో అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా రీ సర్వే ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే యాసంగిలో రైతులు ఎవ్వరు కూడా వరి ధాన్యం పండించకూడదని, ఆరుతడి పంటల సాగు చెయ్యాలని యాసంగిలో నీటి కొరత తీవ్రంగా ఉంటుందని జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ తహసిల్దార్ రహమాన్, ఆయా మండల సర్వే అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సరి హద్దులో ఎలాంటి అక్రమ రవాణా కు అవకాశం ఉండకూడదు

### అలంపూర్ పోలీస్ స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

అలంపూర్ సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)పిర్యాదుదారుల నుండి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యత తో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అధికారులకు, సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ బుధవారం అలంపూర్ పోలీసు స్టేషన్ ను సందర్శించి, సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అలంపూర్ పోలీస్ స్టేషన్ లో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ, కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని, సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న, కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఆంధ్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ గా ఉన్నందున ఎలాంటి ఇల్లీగల్ రవాణా జరుగకుండా చెక్ పోస్ట్ ల దగ్గర పటిష్ట నిఘా ఉండాలని ఎస్సై రామకృష్ణ కు సూచించారు. రిసీప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని



అన్నారు. విపిఓ. అధికారులు గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షిటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాల్లన్న ముందస్తుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేస్తూ పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 - 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్. హెచ్. ఓ కు సూచించడం జరిగింది. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -112 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగిందిఅనంతరం సిబ్బందితో మాట్లాడుతూవిధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవం తో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు.

ఈ తనిఖీలలో ఎస్పీ వెంబడి డి.ఎస్పీ వై. మొగిలయ్య, అలంపూర్ సిఐ ప్రదీప్, అలంపూర్ ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసులకు ఇంటి స్థలాల పట్టాలు అందించాలి: గవర్నర్‌కు తుడుందెబ్బ విజ్ఞప్తి



ఆదిలాబాద్ అర్బన్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర):ఆదిలాబాద్ జిల్లా మావల మండలంలోని బట్టి సావర్గాం పరిధిలోని సర్వే నంబర్ 72/23 లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేద ఆదివాసులకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు వినతి పత్రం అందజేశారు. ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, సిద్దిపేట ఎంపీ రఘునందన్ రావులతో కలిసి తుడుందెబ్బ ప్రతినిధులు ఈ మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ మాట్లాడుతూ.. మావల మండలం బట్టి సావర్గాం గ్రామ పంచాయతీ పరిధిలోని కొమరంభీమ్ కాలనీలో గోండ్, పర్ధాన్, కోలం, తోటి, ఆంద్, నాయకపోడు తెగలకు చెందిన 2,000 కు పైగా పేద ఆదివాసి కుటుంబాలు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయని తెలిపారు. అయితే ఇంతవరకు వారికి ఇంటి స్థలాల పట్టాలు రాకపోవడంతో కరెంట్, రోడ్లు, తాగునీరు, ఇళ్ల నంబర్లు, విద్య, వైద్య వసతులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతం విలువైనది కావడంతో రియల్ ఎస్టేట్ మాఫియా, భూకబ్జాదారులు ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఆక్రమణలకు యత్నిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గవర్నర్‌ను కలిసిన వారిలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అర్కా శేషారావు, ఆదివాసి మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి గోడం రేణుక, రాష్ట్ర కార్యదర్శి ఉయిక ఇందిరా, జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం విష్ణు, డివిజన్ అధ్యక్షులు ఆత్రం గణపతి, రైతు సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి మెస్రం తులసిరామ్ పటేల్, కుమ్మర గోవిందరావు, మడవి అనసూయ, సిడం జంగు, సిడం ప్రభు తదితరులు ఉన్నారు. వినతి పత్రం స్వీకరించిన గవర్నర్ సానుకూలంగా స్పందించి నిరుపేద ఆదివాసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో దారుణం వృద్ధురాలి మృతి

- కామారెడ్డి పట్టణంలోని గంజ్ స్కూల్ సమీపంలోని కొఠారి గల్లీలో దారుణ ఘటన.
- ఇంటి లో ఉన్న వృద్ధురాలు మెడలోని బంగారు గొలుసు ఆభరణాలు లాక్కొని,గొంతు నులిమి హత్య

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగారు ఆభరణాల కోసం ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిని గుర్తుతెలియని దుండగులు గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం ఆమె మెడలోని బంగారు గొలుసు, ఇతర ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. మృతురాలు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజ్ స్కూల్ సమీపంలోని కొఠారి గల్లీకి చెందిన చిట్టిమెల్ల అనసూయ (70)గా గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సుమారు మూడు గంటలపాటు రెక్కీ నిర్వహించిన దుండగులు పక్కా ప్రణాళికతో ఇంట్లోకి చొరబడినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంజ్ స్కూల్ సమీపంలో ఉన్న కొఠారి గల్లీలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడ్డారు. బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకున్న దుండగులు ఆమె మెడలోని బంగారు గొలుసుతో పాటు ఇతర ఆభరణాలను



లాక్కున్నారు. అంతటితో ఆగకుండా వృద్ధురాలి గొంతు నులిమి హత్య చేసి, అక్కడి నుంచి పరారయ్యారు. వృద్ధురాలి మెడలోని బంగారం కోసమే దుండగులు సుమారు మూడు గంటలపాటు ఆ గల్లీలో రెక్కీ నిర్వహించినట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళికతో ఇంట్లోకి చొరబడి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బంగారు ఆభరణాల కోసం ఓ వృద్ధురాలిని దారుణంగా హత్య చేసిన ఘటన కామారెడ్డి పట్టణంలో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. అలాగే పోలీసులు క్లూస్ టీం ఆధారంగా వివరాలను సేకరిస్తున్నారు. డాగ్ స్క్వాడ్ ను తెప్పించి దుండగుల కోసం గాలిస్తున్నారు. డాగ్ స్క్వాడ్ మృతి చెందిన వృద్ధురాలు ఇంటి నుంచి రైల్వే స్టేషన్ పరిసరాల వద్ద వెళ్లి ఆగిపోయింది.

## ఘనంగా ముగిసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలు

నారాయణపేట, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో గత మూడు రోజులుగా 70 వ పాఠశాల క్రీడా సమైక్య పోటీలు ఘనంగా ముగిసాయి. నేడు మూడవ రోజు నారాయణపేట క్రీడ మైదానంలో కబడ్డీ పోటీలను ఇంచార్జి జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్,జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చేతిలో ఉన్న సెల్ ఫోన్ దూరం చేసుకొని మైదానాలలో తమ సమయాన్ని కేటాయించుకోవలని,పాఠశాల స్థాయి మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని జిల్లా టీం కు సెలెక్ట్ అయ్యే విధంగా మీ ప్రదర్శన చూయించాలని కోరారు . వాలీబాల్,ఖో ఖో,కబడ్డీ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించి వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నారాయణపేట జిల్లా తరుపున ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని అలాగే ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసిన వ్యాయమ ఉపాధ్యాయులకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు ధన్యవాదాలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయులు గొడుగు నర్సిములు,రత్నయ్య,వెంకటప్ప,సాయి నాథ్,బాల రాజు, నర్సింహారెడ్డి,కతలప్ప, ఆనంతసేన,విష్ణువర్ధన్ రెడ్డి,రాజేశ్వరి, వెంకటేష్,సౌమ్య,రామకృష్ణ రెడ్డి,రాజశేఖర్, నర్సింహా, శ్రీధర్,చంద్రశేఖర్,ఈశ్వర్,బసంత్ రెడ్డి, రమేష్,బీరప్ప,రాజేష్,శశికాంత్ రెడ్డి లు మరియు వివిధ మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే రీసర్వే లక్ష్యం

- ప్రతి భూమికి భూధార్ నంబర్, ఎల్పీఎం ద్వారా హక్కులు, సరిహద్దుల స్పష్టత.
- రైతులు సర్వే సమయంలో అందుబాటులో ఉండి సహకరించాలి.
- జిల్లా కలెక్టర్ ప్రియాంక.

మాగనూరు మండలం గజరాందొడ్డి గ్రామంలో రీసర్వే గ్రామసభ

మగనూర్ ,సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) రైతుల భూముల హక్కులు, సరిహద్దులు, విస్తీర్ణాన్ని స్పష్టంగా నమోదు చేసి భవిష్యత్ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే రీసర్వే చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. నారాయణ పేట జిల్లా మాగనూరు మండలం గజరాందొడ్డి గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ దాదాపు వందేళ్ల తర్వాత ప్రభుత్వం భూముల రీసర్వే చేపడుతోందన్నారు. ప్రతి భూమికి భూధార్ నంబర్ కేటాయించి, ఎల్పీఎం ద్వారా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అనంతరం రైతులకు పాస్‌బుక్‌లు అందిస్తామని తెలిపారు. భూముల సరిహద్దులు, రికార్డులు, విస్తీర్ణంలో ఉన్న తేడాలను పరిశీలించి స్పష్టమైన నమోదు చేస్తామని చెప్పారు. రీసర్వే ద్వారా ఎవరి భూమిని తగ్గించడం లేదా పెంచడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రైతులు సర్వేయర్లు గ్రామానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండి తమ భూముల సరిహద్దులను చూపించాలని కలెక్టర్



కోరారు. గజరాందొడ్డిలో సుమారు 450 ఎకరాల భూమి ఉన్నందున రోజుకు 30 ఎకరాల చొప్పున 15 నుంచి 20 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సర్వే నంబర్‌కు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, సర్వే తేదీలను రైతులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. రీసర్వే అనంతరం రైతుల సమక్షంలో భూమి విస్తీర్ణం, సరిహద్దులు, నమోదైన వివరాలను స్పష్టంగా వివరించాలని తెలిపారు. రైతులకు సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, త్వరలో ఏర్పాటు చేయనున్న టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. రీసర్వే విజయవంతానికి రైతులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం గ్రామస్తులు అంగన్‌వాడీ భవనం, ఇతర మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. రాములు, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా -2026

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
- ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో బుధవారం జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా



పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి కిసాన్ మేళాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, పంటల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ విధానాలు, ప్రభుత్వ పథకాలు, రాయితీలు తదితర అంశాలను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన 42 ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. వీటిని పెద్ద సంఖ్యలో రైతులు సందర్శించి, వివిధ పంటల సాగు విధానాలు, వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు, అనుబంధ రంగాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో కరాటే విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తైక్వాండో కరాటే జోగులాంబ గద్వాల జిల్లా నుండి సెలెక్ట్ అయిన విద్యార్థులను గురువారం( రేపు జరగబోయే) నుండి మధ్యప్రదేశ్ ఇండోర్లు జరిగే తైక్వాండో నేషనల్ టోర్నమెంట్ కు ఎంపికైన సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తైక్వాండో కరాటే విద్యార్థులను అభినందించి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూటోర్నమెంట్లో మంచి ప్రదర్శన నుంచి తెలంగాణ రాష్ట్రానికి గద్వాల నియోజకవర్గానికి, మీ తల్లిదండ్రులకు, మీ మాస్టర్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ తైక్వాండో సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి, మాజీ డి వై ఎస్ ఓ కృష్ణయ్య సార్ సీనియర్ ఉమ్మడి మహబూబ్నగర్

జిల్లా టెక్నికల్ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి . రామాంజనేయులు. రామేశ్వరి.టీం. మేనేజర్ గా టీం కోచ్గా హరి కృష్ణ. కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రోత్సాహం అవసరం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణిస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ఇండోర్ మైదానంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు పెన్షన్లు అందజేసేందుకు గత వారం మానసిక సమస్యలు ఉన్న చిన్నారులకు గద్వాలలో ప్రత్యేక సదరం శిబిరాన్ని నిర్వహించినట్లు గుర్తు చేశారు. దివ్యాంగులు చదువుతోపాటు ఇష్టమైన ఆటల్లో రాణిస్తే ఉల్లాసంగా, ఆనందంగా ఉంటారన్నారు. శారీరక ఆరోగ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దివ్యాంగులు తాము ఎంచుకున్న క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చాటితే పారా ఒలంపిక్స్ వరకు వెళ్లి పతకాలు సాధించే అవకాశం ఉందన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను అభినందిస్తూ పోటీలు విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ క్యారమ్స్, పరుగు పోటీలను ప్రారంభించి చిన్నారులను ప్రోత్సహించారు. ఆయా క్రీడల్లో విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ స్టేడియంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేడియం ప్రహరీపై పెయింటింగ్స్ పనులు ముమ్మరం చేయాలన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులో సింథటిక్ మ్యాట్, ఇతర పనులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రస్తుత పనులు పూర్తి చేస్తే ఇంకా అవసరమైన పనులను కూడా చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి కర్రెప్ప, స్టేడియం ఇన్చార్జి బషీర్, శిక్షకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై సీఎం దృష్టి పెట్టాలి విద్య వ్యవస్థను ప్రక్షాళన చేయాలి

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేయాలి చేయాలి**

**ప్రైవేట్ పాఠశాలల్లో కళాశాలలో ఫీజులకు నియంత్రణ చట్టం తేవాలి**

**2009 విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర)వలస సుభాష్ చంద్ర బోస్‌లి రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక సిద్దిపేట జిల్లా కేంద్రం లో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరులకు ప్రకటన విడుదల చేసిఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అని నినాదంతో ముందుకు పోదామని ఆయన పిలుపునిచ్చారు ప్రభుత్వ విద్యా వ్యవస్థ పైన సీఎం దృష్టి పెట్టాలి వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు రాష్ట్రంలో ఉన్న ప్రవేట్ పాఠశాలలు కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ఆయన అన్నారు గత ప్రభుత్వం హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను ఈ ప్రభుత్వం కూడా మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను రీఓపెన్ చేయాలని గతంలో మూసివేసిన పాఠశాలను రీఓపెన్ చేస్తానని ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్నదని దానిని అమలు చేయాలని విద్యార్థుల వైపు నుండి బాలల హక్కుల ప్రజావేదిక విజ్ఞప్తి చేస్తుంది విద్యలో దేశంలో అన్ని రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ 31 ర్యాంకులు ఉందని ఆయన తెలిపారు అందుకే సీఎం విద్య పైన దృష్టి పెట్టాలని ఆయన కోరారు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో ముఖ్యంగా బాలికలకు కనీస మౌలిక సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు క్షేత్రస్థాయిలో పరిస్థితులు పరిశీలిస్తే దుర్భరంగా ఉన్నాయని అర్థంలి లిఅవుతున్నాయని ఆయన ఆకాంక్షించారు ప్రభుత్వ పాఠశాల సంఖ్య తగ్గిపోతుంది అని ఇది ఆందోళన కలిగించే అంశమని ఆయన పేర్కొన్నారు రాష్ట్ర బడ్జెట్లో 15% శాతం నిధులను విద్య కోసం కేటాయించాలని కొఠారి కమిషన్ సిఫారస్ చేసి ఏండ్లు గడిచినా ఇప్పటికీ అమల్లోకి రాలేదు అన్నారు విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14న బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన 14 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డులు ఇవ్వన్నట్టు ఆయన తెలిపారు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులే నవనిర్మాణ వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు బాలలు పనులు చేయకండి పలక బలపం పట్టేయండిలి లితల్లిదండ్రులను వేడుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు బాలల హక్కులను కాల రాయవద్దని కోరారు బాలలకు స్వచ్ఛ గా ఉండే వాతావరణాన్ని కల్పించాలని ప్రతి చిన్న విషయంలో పిల్లలను మందలించవద్దని అన్నారు బాలలు బడిలో ఉండాలని పనిలో ఉంటే నేరమన్నారు ఇటికబట్టిలు కారికానాల్లో హోటల్లో బాల కార్మికులచే పని చేయించుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనమంతా కృషి చేద్దాం అని ఆయన అన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు బాల కార్మిక చట్టాలు పకడిబందిగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు బాల కార్మిక లేని వ్యవస్థను నిర్మూలిద్దామని పేర్కొన్నారు పిల్లలు దేశ సంపదని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు వారు అన్నారు బాల కార్మికులు గుర్తించి బడిలో చేర్పిద్దాం విద్యాబుద్ధులు నేర్పిద్దాం ఆయన కోరారు దేశానికి స్వతంత్రం సిద్ధించి అప్పటికే 79 వసంతాలు పూర్తి చేసుకున్న ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండడం చాలా బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పిల్లల విద్యా హక్కును సమగ్రగా పరిరక్షించుకోవడానికి ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అందుకు అవసరమున్న నిధులు బడ్జెట్లో కేటాయించాలని ఆయన కోరారు పని మానేసిన బడికి వస్తున్న బాలలందరికీలి లిరెసిడెన్షియల్ పాఠశాల చేయాలని లేదా అందుబాటులో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో వీరికి ప్రవేశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు సూచించారు సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు విద్యార్థి దశ నుండి స్వయం శక్తితోలి లిఅభివృద్ధికి నాంది పలకాలన్నారు విద్యార్థి దశలో సమయాన్ని వృధా చేయకుండా పుస్తక పఠనం పై దృష్టి పెట్టాలన్నారు విద్యార్థి దశలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని తల్లిదండ్రుల కలను నిజం చేసేందుకు విద్యార్థులు దోహదపడాలని పేర్కొన్నారు మా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్రలి లివ్యాప్తంగా బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాల్య వివాహ నిర్మూల కోసం మేము కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు

# గుడి ముందా బడి ముందా అంటే బడి ముందు అంటాను

**విద్యాశాఖ అధికారుల చొరవ, దాతల ఉదారత అభినందనీయం: ఎమ్మెల్యే**

**సిండికేట్ కాలనీలో విద్యాభ్యాసానికి దూరమైన పేద విద్యార్థుల గుర్తింపు**

**బడిబాట పట్టింపునకు ప్రత్యేక సర్వే, పాఠశాల సామగ్రితో పాటు పూర్తి సహకారం**

**పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు**



షాద్‌నగర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర):మూఢనమ్మకాలు, సామాజిక విచక్షతలను అధిగమించి విద్య ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విద్యాశాఖ అధికారుల చొరవ, దాతల ఉదారతతో షాద్ నగర్ పట్టణంలో హాజీపల్లి శివారులో ఉన్న సిండికెట్ కాలనీ లో పేద విద్యార్థుల చదువుకు నిర్మించతలపెట్టిన పాఠశాల భవన నిర్మాణం పనులను బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఎంఈఓ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక విలేకరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రాచీన కాలం నుండి నెలకొన్న అసమానతల వల్ల ఎన్నో కులాలు, పేద వర్గాలు విద్యకు దూరమయ్యాయని, స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించారని గుర్తుచేశారు. విద్య లేనివాడు వింత పశువు అనే నానుడిని ప్రస్తావిస్తూ, చదువు ద్వారానే ఆర్థిక, సామాజిక పురోగతితో పాటు గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సిండికేట్ కాలనీలోని పలు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ పిల్లలను చదివించలేక అవస్థలు పడుతున్న వైనాన్ని గుర్తించి, వారిని మళ్లీ బడిబాట పట్టించేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన ప్రత్యేక సర్వే చేపట్టడం విశేషమని ఎమ్మెల్యే కొనియాడారు. బడికి దూరమైన ప్రతి పేద విద్యార్థిని గుర్తించి నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా విద్యాశాఖ కృషి చేస్తోందని కొనియాడారు. **దాతల ఉదారత.. ప్రజాప్రతినిధుల సహకారం** "పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదు. పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రజాప్రతినిధులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికే దాదాపు 50 మంది దాతలు ?5000 మొదలుకొని 5లక్షల వరకు తమవంతు ఆర్థిక సాయాన్ని అందించారాని, మరింత మంది దాతలు విరాళాలు అందించడానికి సిద్ధమయ్యారని తెలిపారు. ?విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు, భోజన వసతులతో పాటు, పాఠశాలల వసతులను మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. కేవలం పిల్లల చదువుకే పరిమితం కాకుండా, వారి తల్లిదండ్రులు స్వయంశక్తితో బతికేందుకు వీలుగా వృత్తిపరమైన సహాయసహకారాలు కూడా అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకటించారు. ?సామాజిక బాధ్యతతో పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వచ్చిన విలేకరులు, విద్యాశాఖ అధికారులు, సర్పంచ్, నాయకులు,దాతలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సువర్ణావకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని, పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నేతలు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లమ్మకుంట ప్రాజెక్టుకు భూసేకరణ వేగవంతం

**రైతులకు అన్యాయం జరగకుండా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల, సెప్టెంబర్ 30( విజన్ ఆంధ్ర బ్యూరో)రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం తనగల గ్రామ రైతులతో భూసేకరణపై జిల్లా స్థాయి సంప్రదింపులు, చర్చల సమావేశం నిర్వహించారు.రైతులతో పలుమార్లు చర్చించిన అనంతరం 15 మంది రైతులు తమకు చెందిన 69 ఎకరాల భూమికి ఎకరాకు రూ.16.50 లక్షల చొప్పున పరిహారానికి అంగీకరిస్తూ కన్సెంట్ అవార్డు పత్రాలపై సంతకాలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన రైతులతోనూ సంప్రదింపులు జరిపి భూసేకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.మల్లమ్మకుంట రిజర్వాయర్ పూర్తయితే అలంపూర్ నియోజకవర్గంలోని వేలాది మంది రైతులకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు న్యాయం చేస్తూ, వారి ప్రయోజనాలను పరిరక్షిస్తూ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసరావు, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, తనగల సర్పంచ్ వెంకటేష్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కారుణ్య నియామకం కింద నలుగురికి ఆఫీస్ సబార్డినేట్ పోస్టులపై ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు.నలుగురు అభ్యర్థుల్లో ముగ్గురికి ఇంటర్మీడియట్ శాఖలో,మరో అభ్యర్థికి విద్యాశాఖలో ఆఫీస్ సబార్డినేట్ పోస్టులో నియమిస్తూ ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పించిన కారుణ్య నియామక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఉద్యోగ జీవితంలో మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,కలెక్టరేట్ ఏఓ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి

**అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి**

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పనితీరు, శాంతిభద్రతలు, ఎన్‌ఫోర్స్‌మెంట్, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ తదితర అంశాలపై జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ బుధవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో డీఎస్పీలు, సర్కిల్ పోలీసు అధికారులు, ఇతర పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ సమీక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు అక్రమ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారుజిల్లాలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు పక్కన ఉన్న దాబాలు, అక్రమ మద్యం విక్రయాలు, అక్రమ ఇసుక, పిడిఎస్ రైస్ రవాణా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు పెంచాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత విస్తృతం చేయాలని ఎస్పీ ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకు కనీసం రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ డ్రైవ్‌లు నిర్వహించి కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ప్రధాన రహదారులు, ప్రమాదకర ప్రాంతాలు, దాబాలు, బార్‌లు, ఇతర రద్దీ ప్రాంతాల వద్ద తనిఖీలు నిర్వహించాలని సూచించారు.పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు జిల్లాలో ఉచిత పోలీస్ రిక్రూట్‌మెంట్ కోచింగ్ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.కనీసం 100 మంది నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి మండలం నుంచి ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతకు ప్రవేశ పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత కోచింగ్, ఉచిత స్టడీ మెటీరియల్ అందించాలని తెలిపారు.అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, అవసరమైన సందర్భాల్లో పోలీసు సిబ్బంది ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి, అక్కడికక్కడే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే విధానాన్ని మరింత ప్రోత్సహించాలని తెలిపారు.గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులను వేర్వేరుగా సమీక్షించి, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. న్యాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, నేర నియంత్రణ, రోడ్డు భద్రత, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్ కేసుల తగ్గింపు తదితర అంశాల్లో అధికారులు నిరంతరం పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ప్రతి అధికారి, ప్రతి సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారుఈ సమావేశంలో డీఎస్పీలు మహేష్ , నల్లపు లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు భాగ్య లక్ష్మీ రెడ్డి, పురుషోత్తం, కేటీ మల్లేష్, వెంకటేష్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాన్ని పరామర్శించిన గండ్ర



భూపాలపల్లి జిల్లా 30 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామానికి చెందిన తక్కలపెల్లి అఖిల్, కుడుదుల లింగయ్య, మూలగుండ్ల పద్మ , అలాగే గూడేపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సుమంత్ గౌడ్, నూకల ఐలు కొమురు వివిధ కారణాలతో మృతి చెందగా, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఎండీ అఫ్రీజ్ తండ్రి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి, శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని మరియు భాగీర్తిపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, సినీ యాక్టర్ తాళ్లపెల్లి దామోదర్ గౌడ్ హార్ట్ సర్జరీ అనంతరం ఇంటి వద్ద కోలుకుంటుండగా, ఆయనను పరామర్శించారు. అలాగే ప్రమాదంలో కాలు విరిగి శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పిట్టల రతన్ కుమార్, తోట సదానందం గార్లను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మి గణపతి ఓంకారేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడ లోగల శ్రీ లక్ష్మి గణపతి ఓంకారేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సంకష్ట హర చతుర్థి పురస్కరించుకొని పట్టణంకు చెందిన దామోదర్ లాల్ బంగ్ ప్రభ బంగ్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రతి నెల సంకష్ట హర చతుర్తికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయంలోని లక్ష్మి గణపతి ని పూజిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ నల్లూరి మల్లయ్య, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు రామ్ సత్తయ్య పేర్కొన్నారు.గత 23 ఏళ్లుగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతున్నారని అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అందుకు భక్తులు సహాయ సౌకర్యాలు అందించాలని కోరారు. ఆలయంలో లక్ష్మి గణపతి, మహా శివుడు, ఆంజనేయ స్వామి, నవగ్రహాలు, నాగేంద్ర స్వామి కొలువున్నారని తెలిపారు. ప్రతి పండుగ ను ఆలయంలో ఎంతో

భక్తి శ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడి ఆలయం దర్శిస్తే కోరిన కోర్కెలు తిరుతాయానేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.సంకష్ట హర చతుర్థి కి అన్నదాన కార్యకమాన్ని చేపట్టిన దాతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి గణపతి చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో కమిటీ నిర్వాహకులు, భక్తులు

## కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు గుంతలమయమైన రహదారికి మరమ్మతులు



దహేగాం, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలోని గేర్రె నుంచి గిరవెల్లి, కర్జీ, మొట్లగూడ, దిగిడ, రాంపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి దుస్థితిపై సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప స్పందించి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చులతో రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని నిర్ణయించారు. కోనప్ప ఆదేశాల మేరకు రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చే పనులు ప్రారంభమయ్యాయి. గేర్రె నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ రహదారిపై ప్రయాణిస్తుంటారు. రహదారి గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని స్థానికులు తెలిపారు. దీంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతుల కోసం పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు కనీసం తట్టెడు మట్టి కూడా పోయించలేని పరిస్థితి నెలకొందని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కోనేరు కోనప్ప ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో రహదారి గుంతలను పూడ్చే పనులు చేపట్టడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు కొనియాడారు. మరమ్మతు పనులతో కొంతకాలంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రహదారికి శాశ్వత ప్రాతిపదికన నూతనంగా నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయి రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కోనేరు కోనప్ప చేపట్టిన మరమ్మతు పనులను గ్రామాల ప్రజలు, వాహనదారులు స్వాగతిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కోనేరు కోనప్ప అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ఆంధ్ర) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల తీరును పరిశీలించారు. కార్యాలయంలోని వివిధ రికార్డులు, దస్త్రాలు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కార్యాలయ రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు సత్వర, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు సంబంధించిన సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో మాట్లాడిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో కొనసాగుతున్న భూసేకరణ పనుల ప్రగతిని సమీక్షించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ దస్త్రాల పరిష్కారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తాసిల్దార్ గంగ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, ఎంపీడీవో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మెడ్‌ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్‌ప్లస్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మందులు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. పట్టణంలో మెడికల్ స్టోర్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవసరమైన మందులు సులభంగా లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ స్టోర్‌ను అభివృద్ధి చేయాలని నిర్వాహకులకు సూచించారు. మందుల విక్రయంలో నిబంధనలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్టోర్ నిర్వాహకులు ఎమ్మెల్సీ దండే విఠల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టోర్‌లో అందుబాటులో ఉన్న మందులు, జనరల్ వస్తువులను పరిశీలించారు. ప్రజలకు నిత్యావసరమైన జనరల్ వస్తువులతో పాటు మందులు ఒకే చోట లభించడం సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. స్థానిక ప్రజలు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, స్టోర్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**జిల్లాకు వచ్చే ప్రజలకు స్పష్టమైన మార్గసూచికలు ఏర్పాటు చేయాలి**

**రాయచూర్,అయిజ,గట్టు,ఎర్రవల్లి రోడ్డులను మరమ్మత్తులు చేయాలి**

**జిల్లా రహదారి భద్రతా పై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారితో పాటు అంతర్రాష్ట్ర రహదారులు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారుల్లో ఉన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారిపై పెండింగ్‌లో ఉన్న భద్రతా పనులను వేగంగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను ఆదేశించారు. టోల్ ప్లాజాలు, హోటళ్ల వద్ద సర్వీస్ రోడ్లపై వాహనాల పార్కింగ్‌ను నియంత్రించి నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలిపేలా చర్యలు చేపట్టాలన్నారు. టోల్ ప్లాజాలు, ముఖ్యంగా మలుపుల వద్ద అదనపు లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హైవేపై చీకటి ప్రాంతాలు లేకుండా తగిన వెలుతురు కల్పించాలన్నారు. అంబులెన్స్, పెట్రోలింగ్ సేవలను చురుకుగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ సేవలు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలన్నారు. ఎర్రవల్లి ఎక్స్ రోడ్ వద్ద జోగులాంబ గద్వాల జిల్లా దిశను సూచించే బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అలంపూర్ శ్రీ జోగులాంబ ఆలయానికి వెళ్లే దిశ, దూరాన్ని స్పష్టంగా తెలిపే సూచిక రహదారి పై బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా జిల్లాకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ఆలయానికి చేరుకునే మార్గం సులభంగా ఉంటుందని తెలిపారు. రాయచూర్, అయిజ, గట్టు, ఎర్రవల్లి రోడ్డులను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టి రహదారి భద్రతను మెరుగుపరచాలని ఆర్అండ్‌బీ ఈఈ ని ఆదేశించారు. రాజోలి మండలానికి భారత్‌మాల హైవేతో అప్రోచ్ రోడ్ కోసం ప్రతిపాదన సిద్ధం చేసి హైవే అధికారులకు సమర్పించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. హైవేలు, ప్రధాన రహదారులపై నిరంతర పెట్రోలింగ్, ట్రాఫిక్ పర్యవేక్షణ చేపట్టి, అతివేగం, డ్రంక్ డ్రైవింగ్, అక్రమ పార్కింగ్‌ను కట్టడి చేస్తూ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. హైవేలపై ఆర్టీసీ బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆపకుండా నిర్దేశిత బస్‌స్టాప్‌లలోనే నిలిపేలా డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని ఆర్టీసీ డీఎంను ఆదేశించారు. హైవేలు, గ్రామీణ రహదారుల వద్ద ఉన్న వైన్ షాపులను ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేయాలన్నారు. సరైన పార్కింగ్, మద్యం సేవించేందుకు అవకాశం లేకుండా చూడడం, వ్యర్థాల నిర్వహణతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వైన్ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఆర్టీఓ అధికారులు హైవేలు, ప్రధాన రహదారులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. పోలీస్, ఆర్టీసీ, ఆర్అండ్‌బీ, ఎన్ హెచ్ఏఐ అధికారులు సమన్వయం చేసుకుంటూ రహదారి భద్రతను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, ఆర్అండ్ బి ఈఈ ప్రగతి, డిటిఓ రాధిక, ఆర్టిసి డీయం శ్రీధర్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు, సంబంధిత శాఖల ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు సిద్ధం

**క్రీడాకారులకు కబడ్డీ డ్రెస్సులు అందజేసిన**

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలు డికె స్నిగ్ధ రెడ్డి**



గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)అక్టోబర్ 2, 2026 నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ జట్టుకు జిల్లా కబడ్డీ గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో అసోసియేషన్ అధ్యక్షురాలు డీకే స్నిగ్ధ రెడ్డి సహకారం అందించారు. జిల్లాకు చెందిన బాలుర, బాలికల కబడ్డీ క్రీడాకారులకు అవసరమైన కబడ్డీ క్రీడా దుస్తులను కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు డీకే స్నిగ్ధ రెడ్డి అందజేశారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, జిల్లా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు అసోసియేషన్ ద్వారా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మాట్లాడిన డీకే స్నిగ్ధ రెడ్డి క్రమశిక్షణతో శిక్షణ తీసుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన సహకారం అందించేందుకు కబడ్డీ అసోసియేషన్ తరఫున తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకటరాములు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కబడ్డీ నర్సింహ, ట్రెజరర్ చందు, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. రవి, ఈసీ మెంబర్ వెంకటన్న (సీఎం), కోచ్ ఉషన్, మేనేజర్ బుజ్జిబాబు, సీనియర్ క్రీడాకారుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



ఆసిఫాబాద్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్ ముఖద్వారం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి ఆయా సమస్యలపై ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడారు. బాల రక్షక భవన్‌లో విధులు నిర్వహిస్తున్న మహేష్ అనే వ్యక్తి అక్కడ పనిచేస్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు పత్రికా కథనాల ద్వారా తమ దృష్టికి వచ్చిందని నాయకులు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను సంప్రదించగా జరిగిన ఘటన తప్పేనని అంగీకరించి, సంబంధిత వ్యక్తి క్షమాపణ చెప్పినట్లు అధికారులు తెలిపారని పేర్కొన్నారు. అయితే మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోరాదని నాయకులు అన్నారు. సంబంధిత వ్యక్తిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని విధుల నుంచి తొలగించాలని, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాల ప్రకారం విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాదిగ సమాజాన్ని కించపరిచే విధంగా గాదవేని మల్లేష్ మాట్లాడిన అంశం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విషయాన్ని పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. తమ సమక్షంలో క్షమాపణ కోరుతానని గాదవేని మల్లేష్ చెప్పి నెలన్నర రోజులు గడిచినా ఇప్పటివరకు స్పందించలేదని నాయకులు అన్నారు. కావున గాదవేని మల్లేష్ వెంటనే తమ సమక్షంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సంబంధిత పోలీసు అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల భద్రత, సామాజిక గౌరవానికి సంబంధించిన అంశాలపై అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్నాల నారాయణ మాదిగ, ఇప్ప నాగరాజు మాదిగ, రేగుంట సాగర్ మాదిగ, రేగుంట మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అద్దెల గోల్మాల్ పై కమిషనర్ ను విచారించాలి

**ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలని విచారణ అధికారికి పట్టణ ప్రజల విజ్ఞప్తి**




గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల మున్సిపాలిటీలో మున్సిపల్ షాపుల అద్దెల రూపంలో వసూలైన రూ. 11.28 లక్షలు మున్సిపల్ ఖాతాలో జమ కాకపోవడంతో నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సమగ్ర విచారణ కోసం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగ్‌రావును విచారణ అధికారిగా నియమించారు. విచారణలో భాగంగా రెవెన్యూ అధికారి (ఆర్ఓ) టీ. రాజేష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజావర్ధన్, జూనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ షరాఫ్ రాజా వర్ధన్ నాయుడుపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేసినట్లు తెలిసిందిఅయితే మున్సిపాలిటీలో రోజువారీగా వసూలయ్యే ఆదాయాన్ని సంబంధిత సిబ్బంది బ్యాంకు ఖాతాలో జమ చేయడంతో పాటు, ఆ వివరాలను ఉన్నతాధికారులకు నివేదించే విధానం ఉంటుంది. అలాంటప్పుడు రూ. 11.28 లక్షలు మున్సిపల్ ఖాతాలో జమ కాకపోవడం మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఎందుకు రాలేదనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. రెవెన్యూ శాఖలోని సంబంధిత సిబ్బందిని విచారించి వారిపై చర్యలు తీసుకున్నట్లుగానే, మున్సిపల్ పరిపాలనకు బాధ్యత వహించే కమిషనర్‌ను కూడా విచారణ అధికారి విచారించి, ఈ వ్యవహారం ఆయన దృష్టికి ఎందుకు రాలేదో తేల్చాలని గద్వాల ప్రజలు కోరుతున్నారు. విచారణలో అన్ని కోణాలను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడం ద్వారా ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడుతుందని వారు పేర్కొంటున్నారు. బాధ్యులు ఎవరైనా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని గద్వాల ప్రజలు విచారణ అధికారిని కోరుతున్నారు.

# పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం దరఖాస్తుల స్వీకరణ కలెక్టర్



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 30 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లాలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అక్టోబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు సేవా సేతు అవగాహన, సౌకర్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో ఈ శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పథకం ద్వారా లభించే ప్రయోజనాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వినియోగదారులు శిబిరాల్లో దరఖాస్తులు నమోదు చేసుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రజలకు పథకానికి సంబంధించిన సమాచారం విస్తృతంగా చేరేలా పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాల్లో దండోరా, ప్రజా ప్రకటనలు తదితర మార్గాల ద్వారా శిబిరాల వివరాలను తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను శిబిరాలకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరాలు నిర్వహించే ప్రదేశాలు: 1. కామారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్2. ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్3. బాన్సువాడ విద్యుత్ డివిజన్ కార్యాలయం, ఎన్‌పీడీసీఎల్ఈ సందర్భంగా టీజీ రెడ్కో జిల్లా మేనేజర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ (ఆపరేషన్స్) మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ -- ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం మార్చి 2027 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హులైన వినియోగదారులు కాలయాపన చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకుని పథకం ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని సూచించారు. అర్హులైన ప్రజలు ఈ మూడు రోజుల సేవా సేతు శిబిరాలను సద్వినియోగం చేసుకుని, సంబంధిత విద్యుత్ డివిజన్ కార్యాలయాల్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# వివిధ పాఠశాలల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



కాగజ్‌నగర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్, డీఎస్పీ వహీ ఉద్దీన్, కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌హెచ్ఓ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ యాదగిరి ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు, వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని తెలిపారు. ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు అధికారులు, పోలీసులు అంటూ ఫోన్ చేసే వ్యక్తుల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలను జాగ్రత్తగా వినియోగించాలని, వ్యక్తిగత వివరాలు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. విద్యార్థులు తమ మొబైల్ ఫోన్లలో బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని ఎస్ఐ యాదగిరి సూచించారు. మోసం జరిగిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఆన్‌లైన్ గేమ్స్, సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికలను బాధ్యతగా ఉపయోగించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే విధానాలను వివరించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంప్రదిస్తే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక సైబర్ మోసాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన సైబర్ నేరాలకు సంబంధించిన ప్రశ్నలకు ఎస్ఐ యాదగిరి సమాధానాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతా నియమాలను పాటించి అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది పెద్ద ఎత్తున గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనూతనంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు బాసు హనుమంతు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని గ్రామాలలో ప్రతి గడపకు తెలియజేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరినవారు, పి .నాగేష్, కె. వీరేష్, జయన్న, ఎస్ సి. గోపాల్, జనార్ధన్, రాజు, అన్వేష్, జయ బాబు, నల్ల స్వామి, సూరి, రంగన్న, రమేష్, కె. రవి, జంగిలప్ప, చిన్న బాబు, బొడ్డన్న, పరు ష, పాండు, ఎల్. నరేష్, గోవర్దన్, వీరేష్, సతీష్, చిన్నస్వామి, శివ, వరపతి, ఎల్. పరుష, నాగరాజు, నాగార్జున, పాగుంటప్ప, గురు, దేవేందర్, తిమ్మప్ప, మరియు నాయకులు, కార్యకర్తలు సుమారు 200 మంది పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జి. రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మి కాంత్ రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, చక్రీధర్ రెడ్డి, మోనేష్ మరోజు, వెంకటేష్ నాయుడు, డ్యామ్ శ్రీను, గోవిందు, మద్దిలేటి, శ్రీనివాసులు, ప్రహ్లాదు, వీరేష్, రాము, నరసింహులు, మోహన్, ప్రభాకర్, జగదీష్, తిమ్మప్ప, మహేష్, రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్, మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణ అందరి బాధ్యత

**- వారి హక్కులు, చట్టాలపై అవగాహన పెంచాలి**

**- వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30 (విజన్ ఆంధ్ర) : వృద్ధుల సంరక్షణ, వారి హక్కులు, రక్షణ చట్టాలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వరకు సాగిన ఈ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ?వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులతో పాటు సమాజం ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. వయసు మళ్లిన వేళ వారికి అవసరమైన గౌరవం, భద్రత, మానసిక సహకారం అందించడమే అసలైన బాధ్యత అని తెలిపారు. వృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా వారి అవసరాలను గుర్తించి అండగా నిలవాలని కోరారు. సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ?ఈ అవగాహన ర్యాలీలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య, జిల్లా యువజన, క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. సుధారాణి, వీరయ్య, టిఆర్ ఈజీఎస్ నరసింహులు గౌడ్, రఘునాథ్ రెడ్డి, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఇద్దరు పోలీసు సిబ్బందికి ఘన వీడ్కోలు



ములుగు సెప్టెంబర్ 30, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేసిన వడ్డెబోయిన కాశ సత్యనారాయణ, బోదబోయిన పురుషోత్తంలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. కాశ సత్యనారాయణ 1990లో ఏఆర్పీసీగా చేరి 36 ఏళ్లపాటు సేవలందించారు. వరంగల్‌లో కానిస్టేబుల్‌గా 25 ఏళ్లు, డీటీసీ మడికొండలో ఇన్‌స్ట్రక్టర్‌గా 7 ఏళ్లు పనిచేశారు. 2015లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో ఏఆర్ఎస్ఐగా పదోన్నతి పొందారు. సేవా పతకం అందుకున్నారు. పురుషోత్తం 1990 బ్యాచ్‌లో సివిల్ కానిస్టేబుల్‌గా చేరి ధర్మసాగర్, వరంగల్, పస్రా తదితర ప్రాంతాల్లో పనిచేశారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, అనంతరం ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. 2021లో సేవా పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కేకన్ సుదీర్ రామనాథ్ మాట్లాడుతూ వారి సేవలు ఆదర్శమని, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్పీ నలువాల రవీందర్, సీఐ దారం సురేష్, పోలీస్ సంఘం అధ్యక్షుడు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట స్థలంలో భూమి పూజ కార్యక్రమం

**- చెరువు కట్టపైన దర్గా సమీపంలో ఏర్పాటు.**

వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర); పర్వతగిరి 9మండలంలోని సాంఘిక 8 అన్నారం గ్రామంలోని చెరువు కట్టపైన దర్గా సమీపంలో గల మెట్ల పై బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట చేయు స్థలంలో ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ గారు మాట్లాడుతూ, బతుకమ్మ విగ్రహ ప్రతిష్ట గ్రామ సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన అడుగు అని, గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ ఐక్యతకు, సమైక్యతకు నిదర్శనమని అన్నారు. వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గౌడుగు బిక్షపతి గారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, తాను సదా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పెళ్లి మహేందర్, ఉపసర్పంచ్ గౌడుగు ఏకాంత సారయ్య గారు, వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గౌడుగు బిక్షపతి గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు, బీజేపీ నాయకులు మరియు రిపోర్టర్ గొల్లపల్లి సంతోష్ కుమార్, విద్యుత్ ఉద్యోగి పెండ్యాల దయాకర్ వార్డు సభ్యులు రాపోలు అనిత రవీందర్, ముంజంపల్లి నాగరాజు, గాడి పెళ్లి రాజబాబు, బత్తిన జలంధర్, కొండేటి కొమరమ్మ రామచందర్,, కారోబార్ గుండ యాకయ్య, వాటర్ మెన్ రామచందర్, తంగళ్ళపల్లి రవీంద్ర చారి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకారం అందించారు.

# జలసిరి కార్యక్రమంపై అధికారులు మరియు సర్పంచులతో వీడియో కాన్ఫరెన్స్




వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర); పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో జలసిరి కార్యక్రమం అమలుపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జలసిరి కార్యక్రమం కింద చేపడుతున్న నీటి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, చెరువులు, కుంటలు, ఫామ్ పాండ్లు మరియు ఇతర నీటి వనరుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల వారీగా అవసరమైన నీటి సంరక్షణ పనులను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే అక్టోబర్ 2వ తేదీన అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి VB G RAM G లో గుర్తించిన పనుల తీర్మానంలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో MPDO శంకర్ నాయక్, APO, EC, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

**- 'డిమాండ్ల దినోత్సవం' విజయవంతం చేయాలి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 ( విజన్ ఆంధ్ర ): జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే 'డిమాండ్ల దినోత్సవం'ను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, ప్రధాన కార్యదర్శి ఊటుకూరు సాయిరాం కోరారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డులు, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.కార్యక్రమంలో హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్ల వెంకటరమణ, టీ యూ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పి.వి. మదన్ మోహన్, తోట సుధాకర్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ కంకణాల సంతోష్, వేణుమాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య , బొల్ల అమర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో కంది పప్పు మిల్లు ఏర్పాటుకు స్థల పరిశీలన

**అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం**



వరంగల్ జిల్లాప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని కొంకపాక, పర్వతగిరి మార్కెట్ యార్డులను క్షేత్ర స్థాయి అధికారులతో సందర్శించారు. వీవోల సభ్యులతో కలిసి ఆర్గానిక్ పప్పు దినుసులు, మిల్లెట్స్, మిల్లు,అరటి,మరియు మోదుగు ఆకుల తో విస్తరులు, టిఫిన్ ప్లాట్,తదితర ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లును ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా పంటలకు విలువ జోడించడంతో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు. మిల్లు ఏర్పాటుకు అవసరమైన స్థలం, వివో బిల్డింగ్ కు స్థల పరిశీలన, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, ఉట్టి తండా అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత సరిగా పాటించకపోవడంపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు యూనిఫాం తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా ఉండేలా ఆయాలు చూడాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్‌వాడీ టీచర్లకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని అంగన్‌వాడీ సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఉట్టి తండ లోని బుద్ధి మాధ్యమం తో ఉన్న పిల్లలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలకరించి వారిని భవిత సెంటర్ల కు పంపించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.. ఈ కార్యక్రమం లో డీఆర్డీవో నాగపద్మజా,జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వత గిరి తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# రేపల్లె గ్రామంలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

**- హాజరైన ఎస్సై శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్**



గద్వాల సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.కురుమన్న అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై శ్రీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్, సోషల్ వెల్ఫేర్ వార్డెన్లు అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్దిలేటి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.కురుమన్న మాట్లాడుతూ గ్రామస్తులందరూ మతాలకతీతంగా కలిసిమెలిసి ఉండాలని, రెండు గ్లాసుల విధానం లేకుండా చూసుకోవాలని కోరారు. అలాగే దేవాలయంలోకి అడ్డుకునే ప్రయత్నం చేయకుండా అందరికీ సమాన హక్కు ఉండే విధంగా చూడాలని, ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, దళితుల పట్ల వివక్ష చూపరాదని, ఎవరైనా ఆ విధంగా ప్రవర్తిస్తే మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకురావాలని తగిన చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు. ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామస్తులంతా చట్టానికి లోబడి జీవించాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. మీకు అన్యాయం జరిగినా, వివక్షత పాటించినా ఎవరైనా సరే నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డిప్యూటీ తహసీల్దార్ అజిత్ కుమార్ మాట్లాడుతూ అంటరానితనం రెండు గ్లాసుల పద్ధతి వంటి కుల వివక్షత పాటించడం నేరమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా తో పాటు విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షంచారు. అనంతరం మతాలు, కులాలకతీతంగా గ్రామస్తులతో అందరితో కలిపి సహపంక్తి భోజనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వార్డెన్లు సుజాత, పద్మ, శ్రీనివాసులు, రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, జిపిఓ, వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్త, ఆశ కార్యకర్త,మాజీ సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఆహార భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా ఆహార భద్రత కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని జిల్లాలో అమలవుతున్న ఆహార భద్రత కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. గత త్రైమాసికంలో ఆహార భద్రత శాఖ చేపట్టిన కార్యక్రమాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 200 ఆహార వ్యాపార సంస్థలను నమోదు చేయగా, 67 సంస్థలకు లైసెన్సులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా 12 ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పరీక్షల నిమిత్తం పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు వివిధ ప్రాంతాల నుంచి 36 ఆహార నమూనాలను సేకరించి ఆహార భద్రత పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపినట్లు వివరించారు.



***'ఈట్ రైట్' కార్యక్రమంపై సమీక్ష***

జిల్లాలో అమలు చేస్తున్న 'ఈట్ రైట్' కార్యక్రమం పురోగతిని కూడా అధికారులు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థుల్లో ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని ఏడు పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. మొదటి దశలో పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఎఫ్ఎస్ఎస్ఏఐ పోర్టల్‌లో నమోదు చేస్తారు. రెండో దశలో పాఠశాల స్థాయి ఆహార భద్రత కమిటీలో తల్లిదండ్రుల ప్రతినిధులను ఎంపిక చేసి, వారి భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో ఆహార భద్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోటీలు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నామని, విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మరిన్ని పాఠశాలల్లో 'ఈట్ రైట్' కార్యక్రమాన్ని విస్తరించేందుకు విద్యాశాఖ సహకారం అందించాలని ఆహార భద్రత శాఖ అధికారులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార వ్యాపార సంస్థల నమోదు, లైసెన్సుల జారీకి సంబంధించి అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు ఇవ్వాలని పంచాయతీ అధికారులను కోరారు. కలుషిత ఆహారం ద్వారా కలిగే వ్యాధులపై అవగాహన కల్పించాలని, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారం అందించాలని అధికారులు కోరారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగ్గా నిర్వహించేందుకు సంక్షేమ శాఖ సహకారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జిల్లా ఆహార భద్రత అధికారి నీలిమ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి.శ్రీలత, విద్యాశాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇవ్వాలి.

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం**
**గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య**



వరంగల్ జిల్లాప్రతినిధి సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లాలో గోపనపల్లి గ్రామంలో ఉన్నటువంటి చెరువు కుంట ప్రాంతంలో ఉన్నటువంటి భూములను పరిరక్షించడంతోపాటు ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలైన వారికి ప్రభుత్వ భూమి ని పంచి ఇవ్వలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గోపనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమం సర్పంచి నాంపల్లి విజయ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తాసిల్దార్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములను అందించి,వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు తాను సానుకూలంగా స్పందించి త్వరలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 'అన్ డూ విత్ జండూ' క్యాంపెయిన్ ప్రారంభం




హైదరాబాద్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) : ఆధునిక జీవనశైలిలో జెన్ జి ఎదుర్కొంటున్న మెడ నొప్పి, తలనొప్పి, డూమ్‌స్క్రోలింగ్ అలసట వంటి సమస్యలను ప్రస్తావిస్తూ ఇమామి లిమిటెడ్‌కు చెందిన జండు బామ్ 'అన్ డూ విత్ జండూ' పేరుతో కొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ఇమామి లిమిటెడ్ డైరెక్టర్ మోహన్ గోయెంకా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'పెయిన్‌ల్యాండ్' అనే ఊహాజనిత ప్రపంచం ద్వారా నేటి యువత ఎదుర్కొనే వివిధ ఇబ్బందులను హాస్యభరితంగా ఈ క్యాంపెయిన్‌లో చూపించినట్లు చెప్పారు. ట్రీ కమ్యూనికేషన్స్‌కు చెందిన అబ్బాస్ మిర్జా రూపొందించిన ఈ క్యాంపెయిన్ టీవీ, డిజిటల్, ఓటీటీ, సోషల్ మీడియా వేదికలపై మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ-ఎన్సీఆర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రధాన మార్కెట్లలో ప్రచారం కానుందని తెలిపారు.

# ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇవ్వాలి.

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం**
**గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య**

వరంగల్ జిల్లా ప్రతినిధి సధమమమ : గోపనపల్లి గ్రామంలో ఉన్నటువంటి చెరువు కుంట ప్రాంతంలో ఉన్నటువంటి భూములను పరిరక్షించడంతోపాటు ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలైన వారికి ప్రభుత్వ భూమి ని పంచి ఇవ్వలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గోపనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమం సర్పంచి నాంపల్లి విజయ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తాసిల్దార్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములను అందించి,వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు తాను సానుకూలంగా స్పందించి త్వరలో విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (సెప్టెంబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరులకు సన్మానం

- ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు
- ఎంఐఎఫ్ చైర్మన్ లయన్ ఇఆర్ కొంగ మోహన్




హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ హంటర్ రోడ్ శాయంపేట లోని లయన్స్ క్లబ్ లో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి (ఎంజెఎఫ్) పాల్గొని జ్యోతిప్రజ్వలను చేశారు. ఎంఐఎఫ్ చైర్మన్ లయన్ ఈఆర్ కొంగ మోహన్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం చేశారు. అనంతరం కొంగ మోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మొత్తం 80 క్లబ్లో ఉత్తమమైన 90 మంది ఇంజనీర్లను ఎంపిక చేసామని, వారికి ప్రశంసా పత్రం ఇచ్చి, శాలువాతో సత్కరిస్తామని తెలిపారు. అంతేకాకుండా సివిల్ ఇంజనీర్ల యొక్క గొప్పతనం గురించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తరుణంలో సాఫ్ట్వేర్లు జాబులలో ఎంతో మందిని తీసేయడం చూస్తున్నాము కానీ సివిల్ ఇంజనీర్ల యొక్క అవసరాలు ప్రస్తుతం భవిష్యత్తులో ఎంతో అవసరం అని కొనియాడారు. కాలానుగుణంగా సివిల్ ఇంజనీరింగ్లో మార్పులతో ముందుకు సాగుతున్నామని ఇంతకుముందు గ్రాఫ్లలో ఉండేదని తరువాత డ్రాయింగ్ లో తీసేది ప్రస్తుత తరుణంలో ఏఐ ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమమైన ఇంజనీర్లు, లయన్ డాక్టర్ కే సుధాకర్ రెడ్డి, దేవుడి రమణారెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, చొప్పరి సోమయ్య, తదురు రేణుక, ప్రభా చంద్రమోహన్, డి వెంకటసుబ్బయ్య, డాక్టర్ ఎస్ నాగవని, జిఏటి కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2న జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేద్దాం

- టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి..!



కాప్రా/సెప్టెంబర్ -30(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న గాంధీ విగ్రహాల వద్ద నిర్వహించ తలపెట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈసీఐఎల్ చౌరస్తా సమీపంలోని కాప్రా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమంలో ఉప్పల్, మల్కాజ్గిరి, మేడ్చల్ నియోజకవర్గాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా సంస్థల సమస్యలు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, గత నాలుగు దశాబ్దాల కాలంగా మీడియా రంగంలో చోటు చేసుకున్న విప్లవాత్మకమైన మార్పులకు తోడు, జర్నలిజం నైతిక విలువలకు సంబంధించిన పలు సూచనలు, సిఫార్సులను చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలనే డిమాండ్ మీదకి ఈ నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రజా పాలన మొదలై మూడేళ్లు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గతంలో ఉన్న హెల్త్ స్కీం లను పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనకే పరిమితమైనయని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు.

# ఈసీ నగర్ లో అభివృద్ధి పనుల పరిశీలన





కాప్రా/సెప్టెంబర్ -30(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : చర్లపల్లి డివిజన్ పరిధిలోని లిఈసీ నగర్ లో రూ. 1.95 లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులనులి లిమాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీ వాసులతో కలిసిలిబుధవారం నాడు పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేస్తూ, వర్షాకాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభు గౌడ్,ఈ. సి.నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్,సతి రెడ్డి,మల్లేష్,రాజు గౌడ్, మధు,ప్రసాద్,నవనీత,నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ పై ములుగులో అవగాహన సదస్సు.




ములుగు సెప్టెంబర్ 30, విజన్ ఆంధ్ర ప్రతినిధి : పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 1 నుంచి 3 వరకు ములుగు డివిజన్ కార్యాలయంలో సేవా సేతు అవగాహన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ బి.బిక్షపతి, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్ తెలిపారు. శిబిరంలో రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం, విద్యుత్ బిల్లుల తగ్గింపు, నెట్ మీటరింగ్ పై అవగాహన కల్పిస్తారని, సోలార్ విక్రేతలు, బ్యాంకర్లు పాల్గొని రుణ సౌకర్యాలను వివరిస్తారని తెలిపారు. గృహ విద్యుత్ వినియోగదారులు, ఆర్డబ్ల్యూఏలు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మీర్ పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..!

- సుమారు కోటి ముప్పై లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధికి మరో ముందడుగు..!
- పలు కాలనీల్లో కోటి 30 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..!



కాప్రా/సెప్టెంబర్ -30( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : మీర్ పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరో ముందడుగు వేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టనున్న సీ.సీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్నపూర్ణ కాలనీ అమ్మవారి చౌరస్తా, నరసింహ నగర్ మదర్ మీరా హై స్కూల్ సమీపంలో, ఓల్డ్ మీర్పేట్ దర్గా సమీపంలో, ఎన్.టి.ఆర్. నగర్ అమ్మవారి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తూ, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషిపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, వాసు చారి, మధు ముదిరాజ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, జయపాల్, బీరప్ప, కృష్ణ యాదవ్, శేఖర్ గౌడ్, కిట్టు, అరుణ్, శ్రీకాంత్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యమున్న 'జపా మేడ్'లకు నగరాల్లో ఉపాధి అవకాశాలు

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఆర్‌సేటీలో ఉచిత శిక్షణా కార్యక్రమం ప్రారంభం






*20 రోజుల ఉచిత శిక్షణ*

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర) : నైపుణ్యాలు పెంపొందించుకున్న 'జపా మేడ్' (నవజాత శిశువు, తల్లి సంరక్షకురాలు)లకు ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద నగరాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం వనపర్తిలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సేటీ) ఆధ్వర్యంలో మహిళలకు ఏర్పాటు చేసిన జపా మేడ్ కోర్సు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళకు బిడ్డ పుట్టిన తర్వాత మొదటి 40 రోజుల కాలాన్ని 'జపా కాలం'గా పిలుస్తారని, ఈ సమయంలో తల్లి, నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణకు అనుభవజ్ఞులైన కేర్‌టేకర్లు (జపా మేడ్స్) అవసరమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేసే కుటుంబాల సంఖ్య పెరుగుతున్నందున, తల్లి-శిశు సంరక్షణ సేవలందించే వారి కోసం నగరాల్లో మంచి డిమాండ్ ఏర్పడిందన్నారు.

***ఏఐ, రోబోలు రీప్లేస్ చేయలేవు***

నేటి కాలంలో అనేక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోల వాడకం పెరుగుతున్నప్పటికీ, తల్లి మరియు బిడ్డల సంరక్షణ వంటి మానవీయ, సున్నితమైన సేవలను ఏ సాంకేతికత కూడా భర్తీ చేయలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అందువల్ల ఈ రంగానికి ఎప్పటికీ డిమాండ్ తగ్గేది లేదని, జపా మేడ్ వృత్తి ఒక సుస్థిరమైన ఉపాధి మార్గంగా మారుతోందని పేర్కొన్నారు. ఆర్‌సేటీ ఆధ్వర్యంలో 20 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణను ఆసక్తి ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వృత్తిలో రాణించడానికి సేవాభావం, ఓర్పు, అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా నగరాల్లోని వివిధ ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రామ మహేశ్వర్ రెడ్డి, ఎల్‌డీఎం శివకుమార్, ఆర్‌సేటీ డైరెక్టర్ అనిల్ కుమార్, ఏపీఎం సరోజ, నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీ మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల హక్కులు, రక్షణల పరిరక్షణే ధ్యేయం

- డిసిఆర్‌బి డిఎస్‌పి బాలాజీ
- భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం






వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర) : ట్రాన్స్‌జెండర్లకు చట్టపరంగా లభించే హక్కులు, రక్షణలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో వారికి తగిన గౌరవం, భద్రత కల్పించడమే పోలీసు శాఖ ముఖ్య ఉద్దేశమని జిల్లా డిసిఆర్‌బి డిఎస్‌పి బాలాజీ పేర్కొన్నారు. జిల్లా భరోసా సెంటర్ ఇన్చార్జ్ ఎస్సై అంజాద్ అలీ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల చట్టపరమైన హక్కులు, పరిరక్షణపై బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్‌పి బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్లకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టపరమైన పరిరక్షణలు మరియు ప్రభుత్వం నుంచి అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా 'ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్' ద్వారా బాధితులకు అందించే సేవలు, అత్యవసర సమయాల్లో పోలీసు రక్షణ ఎలా పొందవచ్చనే అంశాలపై వారికి సవివరంగా అవగాహన కల్పించారు. ?అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ.. ప్రజా శాంతికి, భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేదా ఇబ్బంది కలగకుండా నడుచుకోవాలని సూచించారు. చట్టానికి లోబడి ఉంటూ పోలీసులకు, ఇతర అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో స్వేచ్ఛగా, భద్రతతో జీవించే వాతావరణాన్ని కల్పించడంతో పాటు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, ట్రాన్స్‌జెండర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ రీసర్వేలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు భాగస్వాములు కావాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- ఎకరాకు రూ.60 చొప్పున పారితోషికం
- ప్రభుత్వానికి సహకరించకపోతే లైసెన్సులపై చర్యలు



?వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భూముల రీసర్వే ప్రక్రియ, లైసెన్స్‌డ్ సర్వేయర్ల భాగస్వామ్యంపై ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూముల రీసర్వేను ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతాంశంగా తీసుకుందని, ఈ ప్రక్రియలో సర్వేయర్ల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్వేయర్లకు ప్రభుత్వం స్థిర వేతనం చెల్లించదని, రీసర్వే పనులకు ఎకరాకు రూ.60 చొప్పున పారితోషికం అందిస్తుందని స్పష్టం చేశారు. నైపుణ్యంతో కష్టపడి పనిచేస్తే మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ రీసర్వే పనులకు సహకరించకపోతే నిబంధనల ప్రకారం సర్వేయర్ల లైసెన్సులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ?రీసర్వే కార్యక్రమం లైసెన్స్‌డ్ సర్వేయర్లకు మంచి ఉపాధి అవకాశంతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంచుకునేందుకు ఉపకరిస్తుందని తెలిపారు. ఇందులో పొందే అనుభవం వల్ల భవిష్యత్తులో మార్కెట్‌లో వారి వృత్తిపరమైన విలువ మరింత పెరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ?ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, సర్వే శాఖ ఏడీ శ్రీనివాసులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- కొంకలపల్లి, బండరావిపాకుల ఆర్‌అండ్‌ఆర్ కమిటీలతో కలెక్టరేట్‌లో సమావేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30 (విజన్ ఆంధ్ర) : పునరావాస (ఆర్ అండ్ ఆర్) గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి అవసరమైన చర్యలు త్వరితగతిన చేపట్టి, ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. రేవల్లి మండలంలోని కొంకలపల్లి, బండరావిపాకుల గ్రామాల ఆర్ అండ్ ఆర్ కమిటీ సభ్యులతో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి సంబంధించి కమిటీ సభ్యులు తెచ్చిన ప్రతిపాదనలను కలెక్టర్ వివరంగా అడిగి తెలుసుకున్నారు. ?అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్‌అండ్‌ఆర్ గ్రామాల్లో కమిటీ సభ్యుల ప్రతిపాదనల మేరకు ఆలయాలను పకడ్బందీగా నిర్మించేలా దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఆలయాల వరకే ప్రభుత్వం నిర్మాణాలు చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని, సమయపాలన పాటిస్తూ నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేసి గ్రామస్తులకు అప్పగించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ?ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఆర్‌అండ్‌ఆర్ కమిటీ ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కీలక సమావేశం..!

- గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, ఎన్నికల సన్నద్ధతపై చర్చ..!



కాప్రా/సెప్టెంబర్ -30( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో కీలక సమావేశం నిర్వహించారు. బుధవారం డా. ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై నాయకులు, కార్యకర్తలు, బాధ్యులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడం, ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టడం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు. మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా పునఃసిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రతి స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హత కలిగిన ఒక్క పట్టభద్రుడి పేరు కూడా ఓటరు జాబితాలో నమోదు కాకుండా మిగలకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్




వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 30 (విజన్ ఆంధ్ర) : 'స్వచ్ఛతా హీ సేవా -2026' కార్యక్రమంలో భాగంగా మల్టీపర్పస్ (పారిశుద్ధ్య) వర్కర్ల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. బుధవారం మదనాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) కార్యాలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ వర్కర్ల కోసం నిర్వహించిన ఆరోగ్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ?ఈ సందర్భంగా శిబిరంలో నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షలను తనిఖీ చేశారు. కార్మికులకు అందిస్తున్న వైద్య సేవలు, పరీక్షల సరళి, తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపై అక్కడి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ?అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల పరిశుభ్రత, పారిశుధ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్మికులు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హెల్త్ క్యాంప్ ద్వారా లభించే వైద్య సూచనలను పాటిస్తూ, అవసరమైన చికిత్సలు పొందాలని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ , వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ బ్యాంకు సేవల్లో సాంకేతిక అంతరాయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 : ప్రముఖ ప్రైవేటు రంగ దిగ్గజం ఐసీఐసీఐ బ్యాంక్ సేవల్లో సాంకేతిక అంతరాయం ఏర్పడింది. దీనివల్ల బ్యాంకు ఖాతాదారులు, ప్రధానంగా మొబైల్ యాప్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని కస్టమర్లు ఈ సమస్యపై సోషల్ మీడియా వేదికగా తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి ఈ సాంకేతిక సమస్య తలెత్తినట్లు సమాచారం. మొబైల్ యాప్‌లోకి లాగిన్ అవ్వడానికి ప్రయత్నిస్తే, 'కస్టమర్ కేర్‌ను సంప్రదించండి' అనే సందేశం కనిపిస్తోందని పలువురు యూజర్లు పేర్కొంటున్నారు. మొబైల్ బ్యాంకింగ్, లాగిన్ వంటి కీలక సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక సమస్యలను పర్యవేక్షించే డౌన్‌డిటెక్టర్ సైతం ఐసీఐసీఐ బ్యాంకు సేవలపై ఫిర్యాదులు భారీగా పెరిగాయని ధ్రువీకరించింది. అయితే, పెద్ద సంఖ్యలో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఈ అంతరాయంపై ఐసీఐసీఐ బ్యాంక్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. సమస్యకు గల కారణాలు, సేవలు ఎప్పుడు పునరుద్ధరిస్తారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతానికి ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ మార్గాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.
- అక్టోబర్ నెల 1 నుంచి 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.
- జిల్లా ఎస్పీ. అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30( విజన్ ఆంధ్ర)శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి అక్టోబర్ ఒకటి నుండి 31 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. అదేవిధంగా రానున్న దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో సోయాబీన్ పంట నష్టాన్ని పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో సోయాబీన్ పంటను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన మాళవిక రకం వెరైటీ విత్తనం సోయాబీన్ పంట దెబ్బతినడాన్ని, మొక్కలు సరిగా రాకపోవడాన్ని స్వయంగా పరిశీలించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రకం విత్తనాలు వేసిన పొలాల్లో కొన్ని మొక్కలు మొలకలు రావడం, కొన్ని పచ్చిగా ఉంది, కొన్ని మొక్కలు ఎండిపోవడం జరుగుతోందన్నారు. 70 నుండి 80 శాతం పంట దెబ్బతిందని, 56 మంది రైతులు ఈ వెరైటీ ని దాదాపు 400 ఎకరాల్లో వేయడం జరిగిందన్నారు. రైతుల పరిస్థితిని జిల్లా ఇంచార్జ్ మంత్రికి, జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రుయ్యాడిలోని గోడౌన్‌లను కూడా పరిశీలించి, అక్కడ మెరుగైన వసతులు, రోడ్డు సౌకర్యం, కాంపౌండ్ వాల్ మరియు సీసీ కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతులు ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఈ సారి పత్తి కొనుగోళ్లను అక్టోబర్ 12 నాడే ప్రారంభించేలా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లామని, రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ సభ్యులు మద్దెల పోశెట్టి, కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఏలుగు రాజన్న, వెంకట్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, సజ్జనపు కిషన్, రాకేష్ రెడ్డి, దేవన్న, ప్రవీణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, నవీన్ రావు , ఇందూరి దివాకర్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సాంబశివ్, చెన్నాల సాయి కిరణ్ (యూత్ కాంగ్రెస్), చిన్న రాజారెడ్డి, గోక శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రామ్ రెడ్డి, గోక రాజు, లక్ష్మన్న, కంచరి చారి, , స్వామి, గంగాధర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## సుస్థిర వ్యవసాయం కొరకు మేలు రకాలైన విత్తనాలు ఎంతో అవసరం



ఆదిలాబాద్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర ) : కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ నందు గత మూడు రోజులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ మరియు "నాబార్డ్ ఆర్థిక సహకారంతో తెలంగాణలో సుస్థిర వ్యవసాయం కొరకు విత్తన సహకార సంఘాల బలోపేతం" ప్రాజెక్ట్ లో భాగంగా ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీస్ బోత్, ఇచ్చోడ, గుడిహత్నూర్ ల రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈనెల 26, 28, 30 తేదీల్లో కంది పంటలో విత్తనోత్పత్తి గురించి రైతులకు శాస్త్రవేత్తలు తెలియజేయడం జరిగింది. దీనిద్వారా మేలైన విత్తనాన్ని రైతులు తమ స్థాయిలోనే ఉత్పత్తి చేసుకొని మిగతా రైతులకు అందించడం ద్వారా మార్కెట్లలో లభించే కల్తీ విత్తనాల సాగును అరికట్టవచ్చు అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు మన రైతు సోదరులందరికీ తమ పొలాల్లోనే ఉత్పత్తి చేసి అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. ఎం. రామ గోపాల వర్మ మరియు శాస్త్రవేత్తలు డా. మునిగెల రఘువీర్, డా. ఎం. సురేష్, డా. జి. ప్రవీణ్ కుమార్ మరియు డా. జి. అనిల్ కుమార్ లు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొని రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## కల్లుగీత కార్మిక సంఘం మున్సిపల్ అధ్యక్షుడిగా గోపీకృష్ణ గౌడ్



ములుగు సెప్టెంబర్ 30, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. ములుగు మున్సిపల్ శాఖ కమిటీ సమావేశం రామన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రవి గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపల్ శాఖ అధ్యక్షుడిగా పైడిమల్లా గోపీకృష్ణ గౌడ్ ను ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని వారు అన్నారు. నూతన అధ్యక్షుడు గోపీకృష్ణ మాట్లాడుతూ కార్మికుల ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బుర్ర జనార్దన్ గౌడ్, గాజుల ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజుకు పచ్చని కానుక.. భవిష్యత్ తరాలకు హరిత బహుమతి!

-చిన్నారి అమృత పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటిన ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్. రాజశేఖర్

- "శుభకార్యాలకు మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి" అంటూ పిలుపు

**కొత్తగూడెం బ్యూరో సెప్టెంబర్ 30(విజన్ ఆంధ్ర)**

పుట్టినరోజు అంటే కేక్ కట్ చేయడం.. స్వీట్లు పంచుకోవడమే కాదు.. ఒక మొక్కను నాటి భవిష్యత్ తరాలకు పచ్చని కానుక అందించడం కూడా పుట్టినరోజు వేడుకలో భాగమే అని చాటి చెప్పారు ప్రకృతి ప్రేమికుడు, సింగరేణియన్ కె.ఎన్. రాజశేఖర్. జర్నలిస్ట్ విజన్ ఆంధ్ర కొత్తగూడెం బ్యూరో గంటా ఉమాకాంత్, సుమలత దంపతుల కుమార్తె, సెయింట్ మేరీస్ స్కూల్ 8వ తరగతి విద్యార్థిని చిరంజీవి గంటా అమృత పుట్టినరోజును పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్పొరేట్ ప్రకాశం స్టేడియం ఆవరణలో పొగడ మొక్కను నాటారు.

**అమృత పుట్టినరోజు.. హరిత దీక్షకు శ్రీకారం**

చిన్నారి అమృతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె పేరుతో మొక్కను నాటడం తనకు ఎంతో ఆనందంగా ఉందని కె.ఎన్. రాజశేఖర్ తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటడం ద్వారా ప్రకృతితో అనుబంధాన్ని పెంచుకోవడంతో పాటు, సమాజానికి పర్యావరణ పరిరక్షణపై ఒక మంచి సందేశాన్ని అందించవచ్చని అన్నారు.

**ప్రతి శుభకార్యానికి ఒక మొక్క.. ఇదే హరిత సంకల్పం!**

ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభకార్యాలు, కుటుంబ వేడుకల సందర్భంగా కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని రాజశేఖర్ పిలుపునిచ్చారు. "ఒక మొక్క నాటడం చిన్న పని అనిపించినా.. దాన్ని సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచితే భవిష్యత్ తరాలకు అది అందించే ప్రయోజనం ఎంతో గొప్పది. పచ్చదనం పెరిగితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. అందుకే ప్రతి శుభకార్యాన్ని ఒక మొక్కతో ముడిపెట్టాలి" అని ఆయన పేర్కొన్నారు.

**రోజుకో మొక్క.. 2282 రోజుల హరిత ప్రస్థానం**

ప్రకృతి పరిరక్షణను ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిత్య జీవితంలో ఒక బాధ్యతగా భావిస్తూ కె.ఎన్. రాజశేఖర్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఏదో ఒక మొక్కను నాటుతూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటివరకు ఆయన కొనసాగించిన హరిత ప్రస్థానం 2282వ రోజుకు చేరుకోవడం విశేషం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రకృతి పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్నారు.

**"ఈరోజు మనం నాటే మొక్క.. రేపటి తరానికి జీవనాధారం"**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతిని కాపాడేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. మొక్క నాటడం ఒక కార్యక్రమం కాదు.. నిరంతర బాధ్యత అనే ఆలోచనతో ప్రతి ఒక్కరూ హరిత ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నారి అమృత పుట్టినరోజు సందర్భంగా నాటిన ఈ మొక్క ఆమె జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలవడంతో పాటు, పచ్చని భవిష్యత్తుకు ప్రతీకగా ఎదగాలని ఆకాంక్షించారు.






**"పుట్టినరోజు వేడుకల్లో ఒక మొక్క..**

ప్రతి ఇంటి ముందు పచ్చదనం..
ప్రతి మనిషి చేతిలో ప్రకృతి పరిరక్షణ బాధ్యత..
అదే ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే అసలైన బహుమతి."

# ఆహార భద్రత చట్టం అమలుపై కఠిన పర్యవేక్షణ

- అర్హులందరికీ రేషన్, పౌష్టికాహారం అందేలా చర్యలు....
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి,
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం--2013ను పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, పౌష్టికాహారం, ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెండు రోజుల క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న గుడ్ల నాణ్యతను సమావేశంలో చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, రేషన్ దుకాణాల్లో నేమ్‌బోర్డులు ఏర్పాటు చేసి, సంబంధిత బాధ్యుల వివరాలు, ఫిర్యాదు చేసే విధానం, టోల్‌ఫ్రీ నంబర్లను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాల హాస్టళ్లలో నిర్వహించిన తనిఖీల సందర్భంగా భోజన వేళలు, మెనూ అమలు, వంటగది పరిశుభ్రత, వంట సామగ్రి నిర్వహణ, అధికారుల పర్యవేక్షణలో కొన్ని లోపాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థుల సంక్షేమం కోసం పెద్దఎత్తున కార్యక్రమాలు అమలు చేస్తున్న నేపథ్యంలో సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఫుడ్ కమిషన్ సభ్యులు ఒరగంటి ఆనంద్ మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం పొందే హక్కు కల్పించబడిందన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, అవసరమైన వైద్య సేవలు, ప్రత్యేక సంరక్షణ అందేలా చూడాలన్నారు. అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు బాలామృతం, పాలు, గుడ్లు, పాఠశాల విద్యార్థులకు నిర్దేశిత మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాల్సి ఉందన్నారు. ఆహార భద్రత హక్కుల అమలులో ఉల్లంఘనలు చోటుచేసుకున్నా, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించినా బాధ్యులపై చర్యలు తీసుకునే అధికారం ఫుడ్ కమిషన్‌కు ఉందన్నారు. అవసరమైన సందర్భాల్లో నష్టపరిహారం చెల్లించేలా కూడా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలోని 2,566 రేషన్ దుకాణాల ద్వారా 2,27,477 రేషన్ కార్డులకు చెందిన 7,44,404 యూనిట్లకు ప్రతి నెల సుమారు 4,500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 20 రేషన్ డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఉట్నూర్, ఆదిలాబాద్ డివిజన్లలో చెరో 10 ఖాళీలు ఉన్నాయని వివరించారు.కొత్తగా జారీ చేసిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులకు పంపిణీ చేస్తున్నామని, రేషన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి తనిఖీల్లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం, నిర్దేశిత మెనూను తప్పనిసరిగా అమలు చేయడం, కుక్స్, హెల్పర్లు, వార్డెన్లకు అవసరమైన శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించడం, కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయడం, మెనూ, టోల్‌ఫ్రీ నంబర్లను ప్రదర్శించడం తప్పనిసరి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లలో పోషకాహారం, పరిశుభ్రత, మౌలిక వసతుల పరిస్థితులను 'పోషణ్ చర్చ' యాప్ ద్వారా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, మానసిక వికాసం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లను అభివృద్ధి చేస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రతకు సంబంధించిన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ కమిషన్ చైర్మన్, సభ్యులకు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్.చిత్రు, డీఆర్ఓ ప్రవంతి, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, డీఆర్‌డీఓ రాథోడ్ రవీందర్, డీఎస్‌వో నందిని, డీఎం సుధారాణి, డీఈవో మాధవి, డీఎంహెచ్‌వో సాధన, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు సోనియా, సునీత, సీడీపీవోలు, ఎంఈవోలు, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేపథ్య గాయని 'పి. సుశీల' కు "మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కారం" ప్రధానం







హైదరాబాద్ సెప్టెంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గత ఆరు దశాబ్దాలకు పైగా దక్షిణ భారత సినిమాతో గొప్ప అనుబంధం ఉన్న ప్రఖ్యాత గాయనీ మణి, ఎన్నో వేల పాటలు పాడి అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రసిద్ధి చెందిన నేపథ్య గాయని "భారతీయ సినిమా ఎవర్ గ్రీన్ నైటింగేల్", గాన కోకిల, పద్మభూషణ్, మరెన్నో బిరుదులు అందుకున్న సుమధుర గాయని "పి. సుశీలమ్మ" ను "మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కారం - 2026" తో అతిథులు సగౌరవంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మంగళవారం నాడు రవీంద్రభారతి ప్రధాన మందిరం హైదరాబాద్ లో ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ శృతిలయ ఫౌండేషన్, సీల్వెల్ కార్పోరేషన్ సంయుక్త నిర్వహణలో శృతిలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ గాయని 'ఆమని' నేతృత్వంలో ఏర్పాటు చేసిన "సీల్వెల్ సినీ సుస్వరాలు - 90 వ కార్యక్రమంలో ప్రముఖులు అభిమానుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య కన్నుల పండుగగా సుమధుర గాయని "పి. సుశీలమ్మ" కు అతిథులు "మహాత్మాగాంధీ స్ఫూర్తి పురస్కారం - 2026" ను ప్రధానం చేసి సాంప్రదాయ బద్ధంగా ఘనంగా సత్కరించారు. కనువిందు చేసిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ దాసోజు. శ్రవణ్ కుమార్, పూర్వ పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ప్రత్యేక అతిథులుగా టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు, ముత్యాల హరికృష్ణ, పాలకొల్లు భీమ రాజు, ఎం. ఎ. రహీమ్, జితేందర్ రెడ్డి, మహ్మద్ రఫీ, ఎస్. రామనారాయణ రెడ్డి, కుసుమ భోగరాజ, వి. రత్నాకర్ రావు,గంగాప్రసాద్ ఇతర ప్రముఖులు హాజరై గాయని పి. సుశీలమ్మ పట్ల ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకురాలు గాయని 'ఆమని' ఇతర వర్ధమాన గాయనీ గాయకులతో కలిసి మధురంగా, శ్రవణానందకరంగా ఆలపించిన 'పి. సుశీల ' పాటల సినీ సంగీత విభావరి' ప్రేక్షకులను, సంగీత ప్రియులను పాటల పల్లకిలో విహరింపజేసింది.

## దేవుళ్లను విభజించి రాజకీయాలా?

- సీఎం తీరుపై కొర్ర సుమలత ఫైర్
- బీజేపీ మహిళా మోర్చా.



ములుగు సెప్టెంబర్ 30, విజన్ ఆంధ్ర ప్రతినిధి : హిందూ సమాజం ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడిని పేద-ధనిక, ఉత్తర-దక్షిణ ప్రాంతాలుగా విభజిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని బీజేపీ ములుగు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత మండిపడ్డారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాముడు ధనికుల దేవుడు, శివుడు పేదల దేవుడు అనే భావనతో సీఎం మాట్లాడిన నేపథ్యంలో ఆమె స్పందించారు. "దేవుళ్లను కూడా విభజించి రాజకీయాలు చేయడం ఏమిటి? భక్తులకు రాముడైనా శివుడైనా ఆరాధ్య దైవాలే. దేవుళ్లను వర్గాలుగా చూడటం మనోభావాలు దెబ్బతీసేలా ఉంది" అని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతగా మాట్లాడాలని, ప్రజలను కలిపే రాజకీయ సంస్కృతి కావాలే తప్ప దేవుళ్లను విభజించడం కాదని హితవు పలికారు.

## కాప్రా, నాచారం,సర్కిల్ పరిదిలో అడ్డు అదుపు లేని అక్రమ నిర్మాణాలు..!

- అక్రమ నిర్మాణాలన్ని అధికారుల అండదండలతోనే అంటున్న ప్రజలు..!
- నాడు కూల్చారు..!
- నేడు అండగా నిలిచారు..!
- అక్రమ నిర్మాణాలు వెనుక బడా నాయకుల పేర్లు వాడుకుంటున్న యజమానులు..!
- నోటీసులను టిష్యూ పేపర్ ల . వాడుకుంటున్న యజమాన్యులు..!
- నాడు అక్రమం..!
- నేడు సక్రం ఏలా ..!







కాప్రా/ సెప్టెంబర్- 30(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : కాప్రా, నాచారం,సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఈ అక్రమ కట్టడాలకు దాదాపు నాయకులు ఎం.ఎం.సి. అధికారుల అండదండలతోనే అంటూ ప్రజలు అభి ప్రా య ం వ డ ం త ం న్నా ర ం ఎం.ఎం.సి. నిబంధనలకు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ శెట్టర్లు, పెంట్ హౌస్ లు , అక్రమ నిర్మాణాలు చేస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మౌనం వెనుక మతలబ్ ఏమిటి అని వాపోతున్నారు బిల్డింగ్ నిర్మాణ అనుమతుల కొరకు దరఖాస్తు చేసి అనుమతులు రాకముందే నిర్మాణాలను ప్రారంభించటం విరుద్ధంగా ఉందని ఫిర్యాదులు చేసిన చలనం లేని అధికారులు అప్పుడప్పుడు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు కొన్ని నిర్మాణాలను కొనసాగిస్తున్నారన్నారు కొన్ని నిర్మాణాలను స్థానికుల ఒత్తిడి మేరకు పాక్షికంగా కూల్చిన వెంటనే తిరిగి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు అధికారుల నుండి అనుమతులు రాకుండానే నిర్మాణాలు ప్రారంభించడం ఏమిటి అని స్థానికులు అధికారులను నిలదీస్తే వారికి నాయకుల అండదండలు ఉన్నాయని బహటంగానే అధికారులు బయట చెప్పటం విచిత్రంగా ఉందన్నారు అంతేకాదు వారు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులే వాకల్త పుచ్చుకోవడం చూస్తే మ్యామ్యు ల మత్తులో జోగుతున్నారని అవగతమవుతున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.



# వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రకటనపై కాంగ్రెస్ లో ముసలం

**- ఉత్తమ్ వర్సెస్ రేవంత్ గా మారిన ఎమ్మెల్సీ పంచాయితీ?**



తెలంగాణ స్టేట్ బ్యూరో,నల్గొండ,విజన్ ఆంధ్ర: : వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పేరును కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించడంతో నల్గొండ రాజకీయాల్లో ప్రకంపనలు మొదలయ్యాయి. నల్గొండ జిల్లా కాంగ్రెస్ కు పెద్ద దిక్కుగా ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సంప్రదించకుండానే ఈ నిర్ణయం తీసుకోవడంపై ఆయన తీవ్ర గుర్రుగా ఉన్నారట. తన కోటరీకి, తన వర్గానికి చెప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి సొంతంగా ఈ పేరును ఢిల్లీకి పంపి ప్రకటన చేయించారని ఉత్తమ్ వర్గం ఆరోపిస్తోంది.

**అసలు ట్విస్ట్ ఏంటంటే...**

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్వయంగా ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి చూపలేదని, మొన్నటి వరకు ఆయన విముఖత వ్యక్తం చేసినట్లు పార్టీలో టాక్. అలాంటి వ్యక్తి పేరును హఠాత్తుగా ప్రకటించడం వెనుక పెద్ద వ్యూహం ఉందనే చర్చ జరుగుతోంది.

**పటేల్ రమేశ్ రెడ్డి కోసమేనా?**

సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన పటేల్ రమేశ్ రెడ్డికి భవిష్యత్తులో లైన్ క్లియర్ చేసేందుకే బలహీనమైన అభ్యర్థిగా సర్వోత్తమ్ రెడ్డిని నిలబెట్టారని, తద్వారా ఈ సీటును పరోక్షంగా బీఆర్ఎస్ కు వదిలేసే ఎత్తుగడగా ఉత్తమ్ వర్గం అనుమానిస్తోంది. దీంతో ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ఇప్పుడు కాంగ్రెస్ లో ఉత్తమ్ వర్సెస్ రేవంత్ వర్గ పోరుగా మారింది.

# రబీ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

**- కుసుమకు రూ.675 పెంపు**







తెలంగాణ స్టేట్ బ్యూరో, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. 2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఆరు రబీ పంటల కనీస మద్దతు ధరలను (మీస్రా) పెంచుతూ కేంద్ర క్యాబినెట్ మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. పెంచిన ధరల ప్రకారం.. కుసుమ పంటకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.675 పెంపు లభించింది. దీంతో కుసుమ మీస్రా రూ.7,215 కు చేరింది. అలాగే ఆవాలు-రాప్‌సీడ్‌కు రూ.413 పెంపుతో రూ.6,613 కు, మసూర్ పప్పుకు రూ.390 పెంపుతో రూ.7,390 కు, బార్లీకి రూ.136 పెంపుతో రూ.2,286 కు, శనగకు రూ.83 పెంపుతో రూ.5,958 కు, గోధుమకు రూ.25 పెంపుతో రూ.2,610 కు చేరింది.

**ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్ వ్యవస్థకు ఆమోదం**

ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కేంద్ర క్యాబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ITMS) అమలుకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అందుబాటులోకి రానున్నాయి. అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించడంతో పాటు ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలను టెక్నాలజీతో గుర్తించనున్నారు.




# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఎస్పీ జానకి





తెలంగాణ స్టేట్ బ్యూరో,మహబూబ్ నగర్, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని జనరల్ డైరీ, కేసు రికార్డులు, ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన రికార్డులు, పెండింగ్ కేసులు, చలాన్ల రికార్డులు, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల వివరాలు, కోర్టు కేసుల రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు, బీట్ డ్యూటీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు క్రమబద్ధంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై చేపడుతున్న చర్యలు, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిర్వహణ, రద్దీ సమయాల్లో సిబ్బంది విధుల నిర్వహణపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, సంకోచించకుండా ఎస్పీ కార్యాలయానికి రావచ్చని భరోసా ఇచ్చారు. ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం వాహనాల రద్దీలో విధులు నిర్వహించడం వల్ల వాయు కాలుష్యం, దుమ్ము, పొగ బారిన పడుతున్నారని, ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎస్పీ రమణారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఏఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వ్యూహంలో బీసీ అస్త్రం...

***మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు: బీఆర్ఎస్ బీసీ అస్త్రం - కాసాని వీరేష్ ముదిరాజ్ కు ఛాన్స్!***



తెలంగాణ స్టేట్ బ్యూరో, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంపై అన్ని ప్రధాన పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. మూడు జిల్లాల పరిధిలో లక్షలాది మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉండటం, రాజధాని హైదరాబాద్ కూడా ఈ నియోజకవర్గంలో భాగం కావడంతో ఈ స్థానం ఎవరికి దక్కుతుందనేది రాష్ట్ర రాజకీయాల దిశను నిర్దేశించనుంది. ఇప్పటికే ఈ స్థానానికి కాంగ్రెస్ అధిష్టానం సామ రామ్మోహన్ రెడ్డి పేరును ఖరారు చేసి అధికార పార్టీగా తమ బలాన్ని నిరూపించుకోవాలని చూస్తోంది. అయితే దీనికి ధీటుగా బీఆర్ఎస్ అధిష్ఠానం కూడా గట్టిగానే పావులు కదుపుతోంది. ఈ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని భావిస్తున్న గులాబీ బాస్ కేసీఆర్, బీసీ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నేత, ముదిరాజ్ సంఘంలో బలమైన నాయకుడిగా పేరున్న కాసాని వీరేష్ ముదిరాజ్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. కాంగ్రెస్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టిన నేపథ్యంలో బీఆర్ఎస్ బీసీ కార్డును బయటకు తీసి కాంగ్రెస్ కు చెక్ పెట్టాలని చూస్తోంది. మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ముదిరాజ్ తో పాటు ఇతర బీసీ సామాజికవర్గాల ఓట్లు అత్యధికంగా ఉన్నాయి, హైదరాబాద్ లో కూడా బీసీ పట్టభద్రుల సంఖ్య గణనీయంగా ఉంది కాబట్టి కాసాని వీరేష్ ను బరిలోకి దించితే ఆ ఓట్లన్నీ గంపగుత్తగా తమకు పడతాయని బీఆర్ఎస్ అంచనా వేస్తోంది. అంతేకాకుండా కాసాని వీరేష్ తెలంగాణ ఉద్యమం నుంచి క్రియాశీలకంగా పనిచేసిన నేత కావడం, పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉండటం కూడా ఆయనకు కలిసి వచ్చే అంశాలు. బీఆర్ఎస్ బీసీలకు పెద్దపీట వేస్తోందనే సంకేతాన్ని బలంగా ఇవ్వడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా రాజకీయ లబ్ధి పొందాలని పార్టీ భావిస్తోంది. ఈ ప్రతిపాదనపై ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది, అధినేత కేసీఆర్ తుది గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే అధికారిక ప్రకటన వెలువడనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# వైఎస్ జగన్ మానవతా నిర్ణయం

***పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల భరోసా - అక్టోబర్ 1 నుంచి అమలు***



తెలంగాణ స్టేట్ బ్యూరో,తాడేపల్లి, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద భరోసా ఇచ్చారు. పార్టీని నమ్ముకుని, పార్టీ కోసం పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన నాయకుల కుటుంబాలను ఆదుకోవాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. వివిధ పార్టీ కమిటీలలో నియమితులై, పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు ప్రమాదవశాత్తు మృతి చెందితే, వారి కుటుంబానికి పార్టీ తరపున రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ పథకం వచ్చే నెల అక్టోబర్ 1 తేదీ నుంచి అమల్లోకి రానుంది. అక్టోబర్ 1 తరువాత చనిపోయిన నాయకుల కుటుంబాలకు మాత్రమే ఈ కార్యక్రమం వర్తిస్తుందని పార్టీ స్పష్టం చేసింది.

***సాయం పొందాలంటే నిబంధనలు ఇవే:***

మృతుడు పార్టీ కమిటీలో నియమితులై ఉండాలి, పార్టీ ఐడీ కార్డు కలిగి ఉండాలి. ఎఫ్ ఐ ఆర్ కాపీ, పోస్ట్ మార్టం రిపోర్ట్, పంచనామా తప్పనిసరిగా సమర్పించాలి. సంబంధిత గ్రామ, వార్డు అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షుల సిఫార్సుతో ఎమ్మెల్యే లేదా నియోజకవర్గ సమన్వయకర్త పూర్తి వివరాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించాలి. అలాగే మృతుని కుటుంబానికి చెందిన నామినీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ కార్డు జత చేయాలి. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని జగన్ మరోసారి నిరూపించారని వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# కల్వకుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**- ఎమ్మెల్యే నిధులు రూ.50 లక్షలతో నిర్మాణం**



కల్వకుర్తి, సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి పట్టణానికి తలమానికంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో బుధవారం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు రూ.50 లక్షలతో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనా విధానాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం అందించేందుకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విగ్రహ నిర్మాణం కల్వకుర్తి ప్రజలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మబ్బు సాయన్న మాదిగ, వీరస్వామి, స్వేరోస్ సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్, గోపాల్‌రావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఏపీ మల్లయ్య, బీసీ సంఘం నాయకులు రాజేందర్, కౌన్సిలర్ రామకృష్ణ, చిత్తరి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ గోరేటి శీను, చిన్న, శేఖర్, మల్లేష్, పడకంటి వెంకటేష్, మైనారిటీ నాయకురాలు రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులతో సీఎం రేవంత్ భేటీ

**- ఎమ్మెల్సీ అభ్యర్థులతో సీఎం రేవంత్ భేటీ**
**- అభ్యర్థులుగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సామ రామ్మోహన్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి**
**- ఓటర్ల నమోదు, ప్రచారంపై సీఎం కీలక సూచనలు**



హైదరాబాద్: శాసన మండలి కాంగ్రెస్ అభ్యర్థులు సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు తమను అభ్యర్థులుగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల నమోదు ప్రక్రియ, ప్రచార కార్యక్రమాలపై వారికి పలు సూచనలు చేశారు. పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించినట్లు సమాచారం.

# మత్తు పదార్థాల వినియోగం నివారణకు బాధ్యతతో సమష్టిగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, కళాశాలల ప్రతినిధులు సమష్టిగా బాధ్యత తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నివారణపై జిల్లా అధికారులు, కళాశాలల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగం నివారణకు చేపడుతున్న చర్యలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటి వినియోగం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ డి. జానకీ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్ని కళాశాలల్లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని అధికారులు సూచించారు. ఇప్పటికే పలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాలల ప్రతినిధులు తెలిపారు. ప్రత్యేకంగా మెడికల్, ఇంజినీరింగ్, యూనివర్సిటీలు, ఇతర ప్రొఫెషనల్ కళాశాలల్లో విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాల సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులు, ముఖ్యంగా ఎన్‌హెచ్-44 పరిధిలోని బాలానగర్ తదితర ప్రాంతాల్లో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, అదనపు ఎస్.పి ఎన్. బి రత్నం, మున్సిపాల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, విద్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్, వివిధ విద్య సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నీటి వృథాను అరికట్టి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్**



ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం పురపాలక శాఖ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో నీటి వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులకు పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ మాట్లాడుతూ, మినరల్ వాటర్ ప్లాంట్లలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రతి ప్లాంట్ యజమాని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్లాంట్ల నుంచి వెలువడే వ్యర్థ నీటిని వృథాగా వదలకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి వాటిలోకి మళ్లించాలని తెలిపారు. రానున్న ఎండాకాలంలో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ప్లాంట్ వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని ఆమె కోరారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.